అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

•సంపుటి : 4 •సంచిక : 241 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ శనివారం 28 సెప్టెంబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-

## డిప్యూటీ సీఎం ఇంట్లో చోరీ..

# భారీగా నగలు,నగదు అపహరణ

**అక్షర విజేత తెలంగాణ**

తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్నారు. ఆయన విదేశీ పర్యటనలో ఉన్న క్రమంలో ఆయన ఇంటికి కన్నం పెట్టారు. ఆయన లేని సమయంలో ఇంట్లో దొంగతనం జరగడం కలకలం రేపింది. ఖరగ్‌పూర్ రైల్వేస్టేషన్ ఏడో నంబర్ ప్లాట్‌ఫాంపై జీఆర్పీ పోలీసులు తనిఖీలు చేస్తుండగా.. ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. దాంతో వారిని తనిఖీ చేయగా.. అసలు విషయం తెలిసింది. వారిని పశ్చిమబెంగాల్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.

డిప్యూటీ సీఎం అమెరికా పర్యటనలో ఉండగా.. ఆయనతో పాటే ఆయన ఫ్యామిలీ కూడా ఉన్నట్లు సమాచారం. సమాచారం తెలుసుకున్న దొంగలు.. వారి ఇంటిలోకి దూరి బంగారం, వెండి ఆభరణాలతోపాటు పెద్ద ఎత్తును నగదును దోచుకెళ్లారు. అయితే.. దీనిపై తెలంగాణ పోలీసులు మాత్రం ఎటువంటి ప్రకటన చేయలేదు. డిప్యూటీ సీఎం ఇంట్లో చోరీ జరిగినప్పటికీ ఇంతవరకు ప్రకటన చేయకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. మరోవైపు.. స్వయంగా డిప్యూటీ సీఎం ఇంట్లోనే చోరీ జరిగిందంటే రాష్ట్రంలో భద్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని అంటున్నారు.

పోలీసులు వారిని అరెస్టు చేసి విచారించగా.. తెలంగా డిప్యూటీ సీఎం ఇంట్లో దొంగతనానికి పాల్పడినట్లు నేరాన్ని అంగీకరించారు. ఈ మేరకు ఖరగ్‌పూర్ జీఆర్పీ ఎస్పీ దేబశ్రీ సన్యాల్ వివరాలు వెల్లడించారు. నిందితులు బిహార్‌కు చెందిన రోషన్‌కుమార్ మండల్, ఉదయ్‌కుమార్ ఠాకూర్‌గా గుర్తించామన్నారు. కాగా.. వారి నుంచి బంగారు, వెండి ఆభరణాలతోపాటు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇదే విషయంపై తెలంగాణ పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు చెప్పారు.

భట్టి ప్రస్తుతం అమెరికాలోని లాస్‌వేగాస్‌లో నిర్వహించిన మైన్ ఎక్స్ పో 2024ను సందర్శించారు. మైనింగ్ రంగంలో దిగ్గజ సంస్థల ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఈ మేరకు ఆయన ఓ ట్వీట్ కూడా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఖనిజ పరిశ్రమ అభివృద్ధికి సహకరించాలని అమెరికా కంపెనీలను ఆహ్వానించినట్లు చెప్పారు. ఈ మేరకు సింగరేణికి క్రిటికల్ మినరల్స్ అన్వేషణ రంగంలో సహకారాలు కోరినట్లు తెలిపారు.



## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల కు లేఖ రాసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**అక్షర విజేత నర్సంపేట/** తెలంగాణ రాష్ట్ర స్థాయి సంస్థ, ఉధ్యానవన పంటలు పండించే రైతులకోసం పరిశోదనా కేంద్రం ఉండాలనే సంకల్పంతో ,మిర్చి ఎక్కువగా పండే వరంగల్ జిల్లాలో దాన్ని ఏర్పాటు చేయాలని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కి విన్నవించి,ప్రత్యేకంగా హర్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ (మిర్చి పరిశోదన కేంద్రం సీడ్స్ అండ్ స్పైసెస్) ని వరంగల్ జిల్లా,నర్సంపేట నియోజకవర్గం,నల్లబెల్లి మండలంలోని కన్నారావు పేట గ్రామంలో ఏర్పాటుకు జి .0- 31 ద్వారా మంజూరి రావటం జరిగింది..సర్వే నంబర్ 58 లోని 54ఎకరాల భూమిని కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ హర్టికల్చర్ యూనివర్సిటీ వారికి అందజేయడం జరిగింది..నూతన ప్రభుత్వం కొలువుదీరి 10 నెలలు గడుస్తున్నా సదరు రిసెర్చ్ స్టేషన్ కు సంబందించిన విషయంలో ఎలాంటి పురోగతి గాని,సమీక్షలు గానీ జరిపింది లేదు..పనులు ముందుకు సాగకపోవటం భాధాకరం.దాదాపు సంవత్సరం వృదా అయ్యింది.వీలైనంత త్వరగా తదుపరి చర్యలు చేపట్టి,వరంగల్ జిల్లా రైతాంగానికి మిర్చి పరిశోదన కేంద్రంతో పాటు, సీడ్స్,స్పైసెస్ కు సంబందించిన అన్ని రకాల పరిశోదనల ఏకైక కేంద్రం రాష్ట్రంలో నర్సంపేట కు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చింది.. వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం..రైతులకు, వ్యవసాయానికి ఉపయోగపడే హర్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ సంబందించి తదుపరి చర్యలు చేపట్టి వేగంగా రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు..

ప్రతీ ఏడాది మిర్చి పంటతో పాటు ఇతర ఉధ్యానవన పంటలకు అనేక రకాల తెగుళ్ళు వచ్చి రైతులకు పెట్టుబడులు రాక ఇబ్బందులు పడుతున్నారు.అకాల వర్షాలతో రైతుల పంటలను ఆగం చేస్తే కేసీఆర్ గారు స్వయంగా పంటలను పరిశీలించి రెండు సార్లు సుమారు 42వేల రైతులకు ,50 కోట్ల రూపాయలు రైతులకు నష్టపరిహారం అందజేయడం జరిగింది..80 కోట్ల రూపాయలతో మార్కెటింగ్ వేర్ హౌజింగ్ కార్పోరేషన్ ద్వారా లక్ష టన్నుల నిల్వ సామర్థ్యం గల గోదాముల అందుబాటులోకి తెచ్చాం.వాటిని కూడా వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నాం.. ఉధ్యానవన పరిశోధన కేంద్రం అందుబాటులోకి రావటం ద్వారా ఒకటి,రెండు రోజుల్లోనే పంటకు వచ్చిన తెగులు గుర్తించి,దానికి సంబందించిన మందులు అందుబాటులోకి వచ్చే ఆస్కారం ఉన్నందున దాన్ని తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని బీఆర్ఎస్ పార్టీ,వరంగల్ రైతాంగం పక్షాన డిమాండ్ చేస్తున్నాం. నర్సంపేట నియోజకవర్గానికి మల్టిపుల్ ఫామ్ మెకనైజేషన్ స్కీమ్ ప్రత్యేకంగా పైలెట్ ప్రాజెక్టుగా తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారి తీసుకురావటం జరిగింది.. నియోజకవర్గ రైతులపై ఉన్న ప్రత్యేక ప్రేమతో వ్యవసాయ యాంత్రికరణకు సంబందించి 150 పై చిలుకు యంత్రాలు,ఇతర యూనిట్స్ వ్యవసాయ సామాగ్రి, 50% సబ్సిడీతో రైతు కోరుకున్నటువంటి యంత్రాన్ని అందించేవిదంగా 75కోట్ల రూపాయలతో ఈ పైలెట్ ప్రాజెక్ట్ ను అందుబాటులోకి తీసుకువచ్చాం. అందులో దాదాపు 16 కోట్ల రూపాయల విలువ చేసే యంత్రాలు రైతులకు అందించడం జరిగింది.కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పక్రియ నిలిచిపోయింది..దీని వెనక కొన్ని రాజకీయ కారణాలు చూపి పైలెట్ ప్రాజెక్ట్ పక్కన పెట్టారు..రైతుల ప్రభుత్వం,వ్యవసాయం అంటే ఇష్టం అనే మీరు,మీ ప్రభుత్వం దీన్ని వెంటనే సమీక్ష జరిపి,నిర్ణయం తీసుకుని రైతులకు ఈ స్కీమ్ ను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాం..

నర్సంపేట నియోజకవర్గంలో ప్రత్యేకంగా ( ఫార్మర్ (ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్) అందుబాటులోకి తీసుకొచ్చాం..రైతు మంచి దిగుబడి సాదించడానికి,అనేక మెలకువలు అవగాహన చేసుకోవటానికి,తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వచ్చే విదంగా చేసుకోవటానికి, పండించిన పంట నేరుగా అమ్ముకోకుండా మార్కెట్లో దళారుల భారిన పడకుండా అనగా పండించిన పంట ఉత్పత్తుల నుంచే తదుపరి ప్రజలకు ఉపయోగపడేటటువంటి ఉత్పత్తులను గ్రామాలలో ఎఫ్ పి ఓ ల ద్వారా ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసి మొక్కజొన్న,ధాన్యం,పసుపు,మిర్చీ ఇతర వాల్యూ ఆడెడ్ బిజినెస్ చేస్కునే విదంగా ఫుడ్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసుకుని అవగాహణ పెంచుకునే నిమిత్తం ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్స్ ఏర్పాటు చేయడం జరిగింది.నియోజకవర్గంలో 90 లను ఏర్పాటు చేసి 30 వేల పైచిలుకు మంది రైతులను గొడుగు కిందకు తీసుకురావటం జరిగింది.. అందులో దాదాపు 24 లకు దాన్యం కొనుగోలు కేంద్రాలు నాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఇచ్చాం..నేడు కాంగ్రేస్ ప్రభుత్వంలో ఎలాంటి చర్యలు జరగడం లేదు..తద్వారా వారు పండించిన పంటను వారి రైతు సంఘం కొనుగోలు ద్వారా ఆ రైతు సంఘాల ఆర్థిక పరిపుష్టికి దోహదపడే విదంగా దాన్యం కొనుగోలు కేంద్రాలు ఇవ్వటం జరిగింది.. మిగిలి పోయిన రుణమాఫీని పూర్తి చేసి, వ్యవసాయ పరమైన అన్ని రకాల పనులు అందుబాటులోకి తీసుకురావటానికి రావటానికి పై పనులన్ని పురోగతిలోకి తేవటానికి వెంటనే సమీక్ష నిర్వహించి,వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని మీద్వారా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం.

## జ్వరం తో బాలిక మృతి



**అక్షర విజేత: బోథ్** మండలంలోని సోనాల గ్రామానికి చెందిన 13 ఏళ్ల బాలిక సహస్రా మృతి చెందింది వివరాల్లోకి వెళితే సోనాల గ్రామానికి చెందిన బాలిక అదిలాబాద్ జిల్లా కేంద్రం లోని మహాత్మా జ్యోతి బాపులే గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతోంది కాగా బాలికకు పది రోజుల క్రితం జ్వరం రావడంతో హాస్పిటల్ లో చికిత్స అనంతరం ఇంటికి తీసుకు వచ్చారు గత శుక్రవారం రాత్రి అకస్మాత్తు గా వాంతి చేసుకొనే సందర్భంలో ఫిట్స్ వచ్చిన వెంటనే బోథ్ సి హెచ్ సీ, అటు తర్వాత నిర్మల్, హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ తరలించగా వారం రోజులు గా కోమాలో వుండి ఈరోజు మధ్యాహ్నం తుదిశ్వాస విడిచింది మృతురాలి తండ్రి పది సంవత్సరాల క్రితం మరణించగా వున్న ఏకైక సంతానం ఈ బాలిక మృతితో తల్లి రమ ఒంటరి కావటం జరిగింది.

# కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జీవిత చరిత్రను భావితరాలకు తెలిసే విధంగా పాఠ్యాంశంగా చేర్చాలి



**అక్షర విజేత/పరకాల ప్రతినిధి** మలిదశ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాతల్లో ఒకరు ఆ మహనీయుని జీవితం రేపటి తరానికి ఆదర్శం కొండా లక్ష్మణ్ బాపూజీ గారికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఘన నివాళి తెలంగాణ గర్వించే గొప్పనేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కొనియాడారు

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని బస్సు డిపో సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు .ఈ సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.... ఉద్యమకారుడిగా, ప్రజాస్వామికవాదిగా, పీడిత ప్రజల పక్షపాతిగా, నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడిగా కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం రేపటి తరానికి ఆదర్శనీయమని తెలిపారు తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల నేపథ్యంలో, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో ఆయన చేసిన కృషిని, నిస్వార్థ సేవలను మరువలేనిది అని అన్నారు ఎమ్మెల్యేగా, డిప్యూటీ స్పీకర్ గా, మంత్రిగా వివిధ హెూదాల్లో ప్రజలకు సేవ చేయడంతో పాటు నిరంతరం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తపించారని పేర్కొన్నారు తొలి,మలిదశ తెలంగాణ సాధన పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీ గారు కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నన్నది,నిరంతరం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తపించారని పేర్కొన్నారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొంటూనే, చాకలి ఐలమ్మతో సహా పలువురు ఉద్యమకారులకు న్యాయవాదిగా సేవలందించారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం జీవితకాలం కృషి చేశారు అని,బహుజన నేతగా, నేతన్నలైన పద్మశాలీలను సంఘటితం చేశారు.తెలంగాణ కోసం నాడు తన మంత్రి పదవికి రాజీనామా చేసిన బాపూజీ స్ఫూర్తి మలిదశ తెలంగాణ సాధన పోరాటంలో ఇమిడి ఉన్నది

చేనేత రంగంలో ప్రతిభావంతులైన కళాకారులకు ఆయన పేరుతో ప్రభుత్వం అవార్డులను అందజేస్తున్నదన్నారు

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిస్తుందన్నారు

# ఘనంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు



**అక్షర విజేత సిద్దిపేట** జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల రోడ్డులో సుడా పార్క్ వద్ద ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిద్దిపేట మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ బాపూజీ సేవలను ఆయన కొనియాడుతూ, ప్రజా సంక్షేమం కొరకు తన మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని, తెలంగాణ తిరుగుబాటులో పాల్గొన్న భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు మరియు తెలంగాణ ఉద్యమకారుడని.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాంతం పోరాడిన లక్ష్మణ్ బాపూజీ చిరస్మరణీయులుగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగత్ కుమార్ రెడ్డి, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు కస్తూరి సతీష్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం కన్వీనర్ బూర మల్లేశం, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కాముని రాజేశం, కార్యదర్శి బి. మల్లేశం, పట్టణ సెక్రటరీ చేర్యాల మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ అశ్రిత్ కుమార్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటన



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట పట్టణంలో మొదటగా 9 వార్డులో కౌన్సిలర్ సతీష్ తో కలిసి వార్డులో పర్యటించారు. వార్డులో నూతన సి సి రోడ్డు వేయాలని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వార్డులో ఉన్నటువంటి మురికి కాలువల వద్ద పిచ్చి మొక్కలు,గడ్డి తొలగించాలని ఆదేశించారు. నూతన గృహం వద్ద ఉన్నటువంటి చెత్తను వెంటనే తొలగించాలని యజమానులకు సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

అనంతరం త్వరలో బతుకమ్మ పండుగ రానున్న నేపథ్యంలో కమిషనర్ పట్టణంలోని ఇమాంబాద్, గాడిచెర్లపల్లి,మచ్చ వానికుంట చెరువుల వద్ద పర్యటించడం జరిగింది. బతుకమ్మ సందర్భంగా అన్ని చెరువులు, కుంటల వద్ద డ్రోజర్ సహాయంతో పిచ్చి మొక్కలు,గడ్డి, చీదు తొలగించాలని సానిటరీ ఇన్స్పెక్టర్ లను ఆదేశించారు.

కమిషనర్ అశ్రిత్ కుమార్ మైత్రివనం ఫేస్ -2 ,రోడ్ నంబర్ -3 లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్య ఉందని కమిషనర్ దృష్టికి రాగ అధికారులతో కలిసి సమస్యకి కారణమైన చుట్టు పక్కల అపార్ట్మెంట్ వారిని పిలిచి అవగాహన కల్పించి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సతీష్,పాతూరి శ్రీనివాస్ రెడ్డి , ఎ ఇ లు,సానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడ మండల తహసిల్దార్ చేతుల మీదుగా సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు కరపత్రాలు విడుదల



**అక్షర విజేత / ధన్వాడ** ధన్వాడ మండల కేంద్రంలోని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ , ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, నారాయణపేట అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 30 రోజున సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరపున నిర్వహించబోయే సమాచార హక్కు చట్టం-2005 అవగాహన సదస్సు సంబంధించిన కరపత్రాలను ధన్వాడ మండల ఎమ్మార్వో సింధుజ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్వో సింధుజ సూచించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నాయకులు సందకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**అక్షర విజేత సిద్దిపేట** కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించిన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏఓ యాదమ్మ,ఈ కార్యక్రమంలో ఏఓ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన బాపూజీ అని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ తొలి ఉద్యమకారుడు దేశ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, అవే విలువలను జీవితాంతం పాటిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటాల్లో అన్ని దశల్లోనూ స్ఫూర్తిగా నిలిచారని, అణగారిన వర్గాల హకుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం జీవితమంతా కృషి చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ గొప్ప మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్లు ఫయాజుద్దీన్, అబ్దుల్ ఆజాద్, అలీషా, ఎస్బి ఎఎస్ఐ పద్మారావు, మరియు కార్యాలయ అధికారులు సిబ్బంది పుష్పాలు వేసి నివాళులర్పించారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**అక్షర విజేత నారాయణపేట /ధన్వాడ** మాజీ మంత్రి కొండాలక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ధన్వాడ పద్మశాలి సంఘం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ భక్తమర్కండేయ స్వామి దేవాలయంలో ఆయన చిత్రపటాని పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్బంగా చేనేత సంఘం మండల అధ్యక్షులు కెంచెబాల్రాజు మాట్లాడుతూ చేనేత కార్మికుల కోసం ఎనలేని సేవలను ఆయ చేశారు అని అన్నారు. జాతీరత్న అవార్డును ప్రధనం చేయాలని ప్రభుత్వని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, యువజన సంఘం అధ్యక్షులు వీరేష్కుమార్, బాలప్ప, శివాజీ, సురేందర్, కేంచే.యాదయ్య, నాగర్జున్, కేంచే నర్సిములు, నరేందర్ బాలయ్య, భస్కర్, గోపికృష్ణ, రంఘయ్య బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటిన సిద్దిపేట రూరల్ కానిస్టేబుల్ రాజు



**అక్షర విజేత సిద్దిపేట** చిన్నకోడూర్ మండలం రామంచ గ్రామానికి చెందిన మహిళ సిద్దిపేట ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో బి పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న సిద్దిపేట రూరల్ కానిస్టేబుల్ రాజు వెంటనే స్పందించి సిద్దిపేట ఎన్ ఎస్ వి బ్లడ్ బ్యాంక్ వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న వారి యొక్క కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# బతుకమ్మ విగ్రహం పెట్టేది ఎప్పుడు...?

**-తొర్రూరు పట్టణ కేంద్ర ఆడపడుచుల కోసం విగ్రహ ప్రతిష్టాపన జరిగేన..?**

**-10,000 నుండి 15,000 వేల మంది ఉన్న పట్టణ కేంద్రంలో బతుకమ్మ విగ్రహం లేకపోవడం అచర్యం**

**-తెలంగాణ బతుకమ్మ ప్రత్యేకత**



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధీ** బతుకమ్మ విగ్రహం పెట్టేది ఎప్పుడు అని ఆడపడుచులు గుసగుసలాడుతున్న సంఘటన. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలో బతుకమ్మ విగ్రహం లేకపోవడం గమనార్హం. సుమారుగా 10,000 నుండి 15,000 వేల మంది ఉన్న పట్టణ కేంద్రంలో బతుకమ్మ విగ్రహం లేకపోవడం చర్చనీ అంశంగా మారింది. గత ప్రభుత్వంలో పలుమార్లు ఆడపడుచులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు విగ్రహ ప్రతిష్టాపన గురించి తన దృష్టికి తీసుకెళ్లిన కూడా విగ్రహం ఏర్పాటు చేయలేదని పట్టణ కేంద్రంలోని , మహిళలు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే నాలుగు రోజులలో బతుకమ్మ పండుగ జరుపుకునే రోజు కాబట్టి...పాలకుర్తి స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విగ్రహ ప్రతిష్టాపన చేసి ఆడపడుచులకు అండగా నిలవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

### తెలంగాణ బతుకమ్మ ప్రత్యేకత

బతుకమ్మ అనగానే.. తెలంగాణ ప్రజలకు ఓ ప్రత్యేకమైన పండగ. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా పూలను పూజించే పండగ ఒక్క తెలంగాణలో మాత్రమే కనిపిస్తోంది. తొమ్మిదిరోజులపాటు ఈ పండగను చేసుకుంటారు.: దేశంలో ఎన్నో పండుగలు ఉన్నాయి.. ఇందులో సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేసే వాటికి మనదేశంలో విశిష్ట స్థానం ఉంది. ఇక మన తెలంగాణ రాష్ట్రంలో కూడా వివిధ రకాల పండుగలు జరుపుకుంటాం. అందులో బతుకమ్మ పండుగకు విశిష్ట స్థానం ఉంటుంది. తెలంగాణ అంటేనే బతుకమ్మ బతుకమ్మ అంటేనే తెలంగాణ అనే రీతిలో రాష్ట్ర ప్రభుత్వం పండుగలు నిర్వహిస్తోంది.

# స్వరాష్ట్రం కోసం తన పదవులను త్యజించిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి



**అక్షర విజేత, కరీంనగర్:** స్వరాష్ట్రం కోసం తన పదవులను సైతం త్యజించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కరీంనగర్ జిల్లా డిసిసి అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు తన పదవిని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సహకార చట్టంలో అనేక మార్పులను తీసుకువచ్చి సహకార సంఘాల ద్వారా బడుగు, బలహీన వర్గాల బలోపేతానికి కొండా లక్ష్మణ్ బాపూజీ కృషి చేశారని, స్వరాష్ట్రంగా తెలంగాణ వచ్చేవరకు తాను ఎలాంటి పదవులను చేపట్టబోనని ప్రతిజ్ఞ చేశారని, 90 సంవత్సరాల వయసులోను సైతం ఆయన ఎలాంటి భయం లేకుండా రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. 109వ జయంతి లో భాగంగా కొండా లక్ష్మణ్ బాపూజీని స్మరించుకోవడం ఎంతో సంతోషమని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను నేటి యువతి, యువకులకు అందరికి తెలియాలన్నారు.

నేటి యువతకు ఆయన పోరాటలు, త్యాగాలను సైతం తెలుకోవడంలో ప్రాధాన్యత చూపాలన్నారు. త్యాగాలకు మరో పేరైన కొండా లక్ష్మణ్ బాపూజీ గురించి అందరికీ తెలియజేయడంతో పాటు ఆనాడు పోరాటాలు చేసిన ఉద్యమకారుల గురించి కూడా తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలను కాపాడిన పోలీసులు



**.అక్షర విజేత కృష్ణ.** కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాన్ దొడ్డి గ్రామానికి చెందిన తారేష్ అనే వ్యక్తి భార్యాభర్తల గొడవల వల్ల అతను మనస్థాపానికి గురై దగ్గర్లో ఉన్న తన పొలం దగ్గరికి వెళ్లి పురుగుల మందు తాగి నేను చనిపోతున్న అని కృష్ణ పోలీసులకు సమాచారం ఇచ్చి పురుగుల మందు తాగి అప్రమత్తమైన కృష్ణ పోలీసులు వెంటనే సెల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా ఆ వ్యక్తిని ట్రేస్ చేసి గ్రామ పెద్దలకు సమాచారం ఇచ్చి అతని పట్టుకొని మాగనూరులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించడం జరిగిందని అని ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉందని డాక్టర్ తెలిపారని కానిస్టేబుల్స్ రామ్ తేజ, భారత్ గౌడ్ తెలిపారు. తారేష్ ప్రాణాలను కాపాడిన పోలీసులను అతని భార్య, తల్లిదండ్రులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు

**-కొండా లక్ష్మణ్ బాపూజీని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి -అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణా ఉద్యమ కారకులు, స్వాతంత్ర్యఉద్యమములో చురుకుగా పాల్గొన్నారని, ప్రతి ఒక్కరు అయన ను స్పూర్తిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు.

శుక్ర వారం వికారాబాద్ జిల్లా కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సమస్తలు) సుదీర్ తో కలిసి జ్యోతి ప్రజల్వన గావించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడుగా, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్య పాత్ర పోషించారని, వారి సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. 1969వ సంవత్సరంలో తొలి దశ పోరాటం లోనే కీలక పాత్రా పోషించి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన యోధుడు ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తనకంటూ ఏమి లేకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి సమావేశాలు ఏర్పాటు చేసుకొనుటకు తన ఆస్తులు మొత్తం కూడా దానం చేసిన త్యాగశీలి, ఆయన తుది శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధనకు, బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చేందాలని ఆశించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల సేవలను గుర్తించి అనేక కార్యక్రమాలను అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ సుదీర్ , బి సి సంక్షేమ అధికారి ఉపేందర్ , డి పి ఆర్ ఓ చెన్నమ్మ,కౌన్సిలర్ దత్తు తో పాటు వివిధ సంఘాల నాయకులు కల్లెక్టరేట్ సిబంది , తదితరులు పాల్గొన్నారు.

# రాళ్ల చిట్టెంపల్లి గ్రామంలో మొత్తం జనాభా 1213

**-మొత్తం ఓటర్లు 1177, పురుషులు 542, మహిళలు 635**

**-మొత్తం వార్డులు 8**

**-ఓటర్ లిస్టులో ఎలాంటి మార్పులు చేర్పులు లేవు**

**-రాళ్ల చిట్టెం పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి జి సురేష్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వికారాబాద్ మండల పరిధిలోని రాళ్ల చిట్టంపల్లి గ్రామంలో మొత్తం జనాభా 1213 మంది ఉన్నారని గ్రామపంచాయతీ కార్యదర్శి జి సురేష్ అన్నారు. శుక్రవారం రాళ్ల చిట్టెంపల్లి పంచాయతీ కార్యదర్శి జి సురేష్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, రాళ్ల చిట్టంపల్లి గ్రామంలో మొత్తం ఓటర్లు 1177 మంది ఉన్నారని, అందులో పురుషులు 542, మహిళా ఓటర్లు 635 మంది ఉన్నారని అన్నారు. గ్రామంలో మొత్తం 8 వార్డులు ఉన్నాయని, 1వ వార్డులో 153 మంది ఓటర్లు, 2వ వార్డులో 135, 3వ వార్డులో 149, 4వ వార్డులో 152,5వ వార్డులో 147, 6వ వార్డులో 144, 7వ వార్డులో 141, 8వ వార్డులో 136 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. గ్రామంలో మొత్తం జనాభా 1213 మంది స్త్రీ, పురుషులు కలిపి ఉన్నారని పేర్కొన్నారు. మొత్తం పెన్షన్లు 144 ఉన్నాయని, గ్యాస్ కనెక్షన్లు 159 ఉన్నాయని తెలియజేశారు. మొత్తం రేషన్ కార్డులు 294 ఉన్నాయని, అందులో బిపిఎల్ కార్డులు 257, అంత్యోదయ కార్డులు 37 ఉన్నాయని అన్నారు. గ్రామంలో ప్రతిరోజు శానిటేషన్ చేస్తున్నామని, ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూస్తున్నామని, 100 శాతం వీధి దీపాలను ఏర్పాటు చేశామని, త్రాగునీటి ట్యాంకులో బ్లీచింగ్ పౌడర్ వేస్తున్నామని అన్నారు. ఓటర్ లిస్టులో మార్పులు చేర్పులు ఏమీ లేవని ఈ సందర్భంగా తెలియజేశారు.

# స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి




**- యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి**

**అక్షర విజేత, కరీంనగర్:** గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న 8,516 కోట్ల రూపాయల స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల నుండి తెలంగాణ చౌక్ వరకు భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడం వల్ల అనేకమంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎన్నికల ముందు గొప్పగా మాట్లాడిన ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు విద్యార్థులకు పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ సమస్యపై స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను అనేక పథకాలకు ఖర్చు చేస్తున్నప్పటికీ విద్యార్థుల స్కాలర్షిప్ భారంగా భావించడం సిగ్గుచేటని అన్నారు ప్రభుత్వం కేవలం ప్రచార ఆర్భాటాలకు రాజకీయ సవాళ్లకు మాత్రమే పరిమితమైందని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వ్యవహరించడంలో విఫలమైందని మండిపడ్డారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాహుల్ సంద గణేష్ అభిలాష్ శ్రీకాంత్ ఉమామహేశ్వర్ రంజిత్ సంపత్ కుమార్ శ్రీకాంత్ మహమ్మద్ లతోపాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**-కొండ లక్ష్మణ్ బాపూజీ ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి**



**అక్షర విజేత, నంగునూర్:-** నంగునూరు మండల కేంద్రంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి పురస్కరించుకొని నంగునూరు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే న్నీరు హరీష్ రావు పాల్గొని మాట్లాడుతూ ఆచారి కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని స్వరాష్ట్రం కోసం తన తొలి మలి దశ ఉద్యమాల్లో ఎంతో కృషి నాడని, బలుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని చేనేత కార్మికుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప మహనీయుడని అన్నారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కస్తూరి సతీష్ నేత, నంగునూరు మండలం బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు నంగునూరు మండలం పద్మశాలి సంఘం సభ్యులు సిద్దు, శ్రీనివాస్ ఆకుపత్తిని రాము కార్యవర్గ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

## పాఠశాల చైర్మన్ జి టి విజయ్ కృష్ణ




**అక్షర విజేత పటాన్చెరువు** విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించడం ఎంతో సంతోషకరమని వ్రిహ పాఠశాల చైర్మన్ విజయ్ కృష్ణ అన్నారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాల స్కూల్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులు జాతీయస్థాయిలో నిర్వహించిన కుంపు అండ్ కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను ఆయన అభినందించారు. మా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఈ యొక్క పోటీల్లో పాల్గొని మెడల్స్ సాధించడం జరిగిందని టైగర్స్ కుంపు వ్యవస్థాపకులు గ్రాండ్ మాస్టర్ శివకోటి మాట్లాడుతూ ఈ యొక్క సమాజంలో విద్యార్థిని విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ కుంఫే కరాటే ఎంత అవసరమని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు ఇంత అరుదైన శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయిలో పాల్గొనేలా చేసినటువంటి వారిని అభినందించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు గోల్డ్ మెడల్ 8 సిల్వర్ మెడల్స్ 11 బ్రౌన్ మెడల్స్ 4 మరియు ప్రశంస పత్రాలు అందుకున్నారని పాఠశాల చైర్మన్ జి. టి. విజయ్ కృష్ణ అన్నారు. ఇదేవిధంగా ఇంకా ఎన్నో కాంపిటీషన్స్ లో పాల్గొని విజయం వైపుగా ప్రయాణించాలని పాఠశాల యజమాన్యం కోరారు .ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎన్ ప్రియ బాంధవి, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సంగెం మండలంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు



**అక్షరవిజేత సంగెం** సంగం మండల అంబేద్కర్ సెంటర్లో కొండా లక్ష్మణ్ బాపూజీ109 జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిపారు సంగెం మండల పద్మశాలి అధ్యక్షులు కందగట్ల నరహరి మాట్లాడుతూ

దేశసేవకు అంకితమైన ఉద్యమాల ఊపిరి..కొండా లక్ష్మణ్ బాపూజీ అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం సహకార రంగాల పటిష్టత కోసం జీవితకాలం బాపూజీ కృషి చేశారని,బహుజన నేతగా,నేతన్నలైన పద్మశాలీలను సంఘటితం చేసిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మన్ బాపూజీ అని సంగెం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల నరహరి అన్నారు.శుక్రవారం రోజున మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బాపూజీ 109వ జయంతి వేడుకలు అంగరంగా వైభవంగా నిర్వహించారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళీర్పించారు.ఈ సందర్భంగా కందగట్ల నరహరి మాట్లాడుతూ..తొలి,మలిదశ తెలంగాణ సాధన పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని అన్నారు.తెలంగాణా ఉద్యమ సమయంలో వారి సేవలను మననం చేసుకున్నారు.భవిష్యత్ తరాలకు ఆయన పోరాటపటమ,రాజకీయ ప్రస్థానం స్ఫూర్తిదాయకమనీ అన్నారు.స్వాతంత్ర సమరయోధుడు,తొలి మలిదశ పోరాట యోధుడని అలుపెరుగని వీరుడని నిత్యం స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో ప్రజల్లోఉండేవారని అన్నారు తెలంగాణ పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించినటువంటి బాపూజీ మనందరికీ స్ఫూర్తి ప్రదాత అని అన్నారు.తన జీవిత కాలమంతా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన గొప్ప నాయకుడు బాపూజీ అన్నారు.ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ కందగట్ల కళావతి,మాజీ ఎంపీటీసీ మల్లయ్య, కోడూరి సదయ్య, ఆగపాటి రాజు,అప్పల కవిత,శరత్, పద్మశాలి కమిటీ ఇప్పకాయల రమేష్, విజయ్,మనోహర్, కందగట్ల వెంకటేశ్వర్లు, సంపత్, బిట్ల రామకృష్ణ, వేణు, తిరుపతి,చిందం విరస్వామి, పేరాల లక్ష్మీనర్సు, కొంతం వేణు , బూర ప్రకాష్, బాల్నే శేఖరయ్య, మడత సుధాకర్, శ్రీరాముల యాకయ్య, పులిపాటి లింగమూర్తి, మధు,అందె కృష్ణ మూర్తి, కటకం భిక్షపతి, సామల శేఖర్ ఇప్పకాయల రాజ నరేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

# స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛత




**అక్షర విజేత సిద్దిపేట** స్వచ్చత కి భాగీధరీ ప్రజల భాగస్వామ్యం, అవగాహన మరియు న్యాయవాదం స్వచ్చతా హి సేవా 2024,లో భాగంగా ఈ కార్యక్రమంలో బ్లాక్ స్పోట్ క్లీనింగ్ చెత్త పడే ప్లేస్ లో క్లీన్ చేయడం చేసి ఆ ప్రదేశంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ వనిత, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి , ఐటీసీ వావ్ ఈ ఫౌండేషన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రశాంత్ , జిపిఎస్ ఆపరేటర్ సురేష్ , , ఏరియా జవాన్లు రాజు , భాను శివ, శేఖర్ , పర్శరం , యాదగిరి మరియు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు .

# రైతులకు సంపూర్ణ రుణమాఫీ అయ్యేంతవరకు విడిచిపెట్ట మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

- కాంగ్రెస్ బోగస్ హామీలతో అధికారంలోకి వచ్చింది
- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి





**అక్షర విజేత,నంగునూర్ :-** రైతులందరికీ రుణమాఫీ అయ్యే వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విడిచి పెట్టనని నంగునూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రుణమాఫీ కానీ రైతుల ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాదని ఎగవేతల రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు రెండు లక్షల రుణమాఫీ,రైతు భరోసా, దొడ్డువడ్లకు బోనస్ వెంటనే అమలు చేయాలని, మహిళలకు మహాలక్ష్మి పథకంలో 2500, వృద్ధులకు 4000 పెన్షన్ కళ్యాణ్, కళ్యాణ్ లక్ష్మి పథకానికి తులం బంగారం పలు హామీలను అమలు చేయకుండా కుంటి సాకులు చెబుతూ కాలయాపన చేస్తూ తెలంగాణ ప్రజలను రైతాంగాన్ని మోసం చేయడం జరుగుతుందని రైతులు బ్యాంకుల చుట్టూ అధికారుల చుట్టూ తిరుగుతూ నానా అవస్థలు పడుతున్నారని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, 10 సంవత్సరాల బి ఆర్ఎస్ ప్రభుత్వం లో రైతులకు నాణ్యమైన 24 గంటల విద్యుత్తు, సకాలంలో ఎరువులు, ప్రతి పంటకు సకాలంలో రైతుబంధు, కాలేశ్వరం జలాలతో రెండు పంటలు పండే విధంగా చేయడం జరిగిందని అది ఎండాకాలంలో చెరువులు కుంటలు అలుగు పారడం జరిగిందని అని అన్నారు రైతులకు దీపావళి లోపు రుణమాఫీ అమలు చేయకపోతే అనంతరం రాష్ట్రవ్యాప్తంగా రుణమాఫీ కానీ రైతులతో హైదరాబాదులో ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర టిఆర్ఎస్ నాయకులు వెలేటి రాధాకృష్ణ శర్మ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్ నంగునూరు మండలం బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు జాప శ్రీకాంత్ రెడ్డి ఎడ్ల సోమిరెడ్డి దువ్వల మల్లయ్య,వేముల వెంకటరెడ్డి, రాగుల సారయ్య,లింగం గౌడ్,కోల రమేష్ గౌడ్, ఎల్లంకి మైపాల్ రెడ్డి, బద్దిపడగ కృష్ణారెడ్డి రైతు సంఘాల నాయకులు, టిఆర్ఎస్ మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వృద్ధురాలు మెడలో మూడు తులాల బంగారు గొలుసు చోరీ

-స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితురాలు



**తిరుమలయపాలెం అక్షర విజేత** మండల కేంద్రంలోని వైద్య విధాన పరిషత్ లో వైద్యం కొరకు వచ్చిన వృద్ధురాలు మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసును చోరీ చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అజ్మీర తండా గ్రామానికి చెందిన బర్మావత్ కనకమ్మ ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో తిరుమలాయపాలెం వైద్య విధాన పరిషత్ కు సెప్టెంబర్ 13న ఉదయం 10 గంటల సమయంలో ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుంది అక్కడ వైద్యులు ఆమెను పరీక్షించి ఎక్కువగా బిపి ఉండటంతో విశ్రాంతి తీసుకోమని వైద్యులు సూచించగా ఆసుపత్రి ఎదుట ఉన్న విశ్రాంతి బల్లపై పడుకోవడంతో మెడలో ఉన్న మూడు తులాల బంగార ఆభరణాన్ని గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చూశారు. ఈ సంఘటనపై బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ నిమిత్తం హాస్పిటల్లో ఉన్న నిఘా నేత్రాలు పరిశీలించేందుకు రాగా అవి పని చేయట్లేదని అక్కడ సిబ్బంది చెప్పడంతో చోరీ చేసిన నిందితులను గుర్తించడం సాధ్యపడట్లేదు గత మూడు నెలల నుండి సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వైద్యులు వైద్య సిబ్బంది సరైన సమయానికి రావడం లేదని సిసి కెమెరాలు సక్రమంగా పనిచేస్తే అవి ప్రత్యక్షంగా జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో టెలికాస్ట్ అవుతాయి వారు సమయపాలన పాటించకపోవడం జిల్లా వైద్యాధికారి కి తెలుస్తుందని వాటిని రిపేరు చేయించడం లేదు వెంటనే సి సి కెమెరాలు మరమ్మతులు చేయించి రోగులకు అందుబాటులో వైద్యులు వైద్య సిబ్బంది ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని స్థానిక ప్రజలు పలువురు ప్రజా సంఘాలు కోరుతున్నారు.

# కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ గా వెలిచాల రాజేందర్ రావు




**అక్షర విజేత, కరీంనగర్:** కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అసోసియేషన్ చైర్మన్గా వెలిచాల రాజేందర్ రావు ఎన్నికయ్యారు కరీంనగర్ లోని ప్రతిమ మల్టీప్లెక్స్ లో కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ ఎలక్షన్ కమిటీ సమావేశం జరిగింది ఇందులో కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఈ ఎన్నికకు తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ అబ్జర్వర్ గా రామ్ చందర్ స్పోర్ట్స్ అథారిటీ అబ్జర్వర్ గా యోగా కోచ్ కిష్టయ్య ఒలంపిక్ అసోసియేషన్ నుండి ఎన్ సిద్ధారెడ్డి అబ్జర్వర్ గా ఎలక్షన్ ఆఫీసర్ గా చొప్పదండి పీడీ ఏ కృష్ణ వ్యవహరించారు ఇందులో ప్యాటరన్ గా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ప్రసాదరావు అధ్యక్షుడిగా చెన్నాడి అమిత్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సిహెచ్ సంపత్ రావు వైస్ ప్రెసిడెంట్లుగా అనుకర్ మల్లేష్ గౌడ్ ఎల్లాగౌడ్ కాల్వ సునీల్ రెడ్డి సెక్రటరీగా బి మల్లేష్ గౌడ్ ఎన్నికయ్యారు అదేవిధంగా ఆర్గనైజేషన్ సెక్రటరీగా సుధాకర్ టెక్నికల్ చైర్మన్గా ఎన్ లక్ష్మీనారాయణ రిఫరీ బోర్డు చైర్మన్ గా డి వీరన్న సంయుక్త కార్యదర్శిగా ఏ పద్మను ఎన్నుకున్నారు ఈ కార్యవర్గాన్ని ఎలక్షన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికపై క్రీడా సంఘాలు ప్రజా ప్రతినిధులు సీనియర్ క్రీడాకారులు క్రీడ అభిమానులు వర్షం వ్యక్తం చేశారు.

# వర్షం కు నెలకూలిన ఇల్లు

**అక్షర విజేత కృష్ణ** కృష్ణ మండలకేంద్రంలో గుడెబాల్లూరు గ్రామంలో బారి వర్షంకు ఇల్లు కూలిన సంఘటన అర్ధరాత్రి చోటుచేసుకుంది చెవిటోల రేవతమ్మ తన కుమారులతో అరుగుమీద నిద్రస్తుండగా ఒక్కసారిగా శబ్దం రావడంతో వెళ్లి చూడగా ఇల్లు కూలింది పడిపోవడంతో భయందోళనకుగురయారు సమయానికి అరుగుమీద నిద్రించడంతో ప్రాణాపాయం దక్కింది అని తెలిపారు సంఘటన స్థలానికి పంచాయతీ సెక్రటరీ రాగుస్వామి మరియు ఫీల్డ్ ఆసిటెంట్ తిమప్ప పరిశీలించారు



# క్రీడా ప్రాంగణాలు బోర్డుకే పరిమితం




**అక్షరవిజేత సంగెం** సంగెం మండలం కుంటపెల్లి గ్రామంలో విద్యార్థులకు యువకులకు క్రీడాకారులకు ప్రతి గ్రామానికి ఒక క్రీడా ప్రాంగణం ఉండాలని గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది క్రీడా ప్రాంగణంలో క్రీడాకారులు ఆడుకోవడానికి వస్తువులు లేక క్రీడాకారులు నానా ఇబ్బందులు పడుతున్నారు ఆ క్రీడా ప్రాంగానికి వెళ్దాం అంటే విపరీతమైన పిచ్చి మొక్కలు మొలిచి ఆ క్రీడా ప్రాంగణం భయంకరంగా ఉన్నది ఈ క్రీడా ప్రాంగణానికి సంబంధించిన కీడా వస్తువులు మరి ఎక్కడున్నాయి పై అధికారులు వెంటనే ఈ క్రీడా ప్రాంగణానికి సంబంధించిన వస్తువులను క్రీడాకారులకు అందజేయాలని క్రీడా ప్రాంగణంలోని పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరచాలని పలువురు వాపోతున్నారు తెలంగాణ గ్రామీణ క్రీడల నిర్వహణకు గత ప్రభుత్వం లక్షలు ఖర్చు చేసి చేతులు దులుపుకుంది. దాంతో క్రీడా ప్రాంగణాలు యువతకు ఏమాత్రం ఉపయోగపడటం లేదు. క్రీడా ప్రాంగణాలు బోర్డులకే పరిమితమవుతున్నాయి. దీంతో క్రీడా ప్రాంగణంలో ఎలా ఆడేది అంటూ క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైగా గ్రామానికి దూరంగా ఉండటంతో ఆటలకు అనుకూలంగా లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి కాంట్రాక్టర్ల జేబులు నింపిందనే విమర్శలు ఉన్నాయి.

దాంతో అవి నేడు నిరుపయోగంగా ఉన్నాయి. కొన్నిచోట్ల ఆటలకు అనుకూలంగా లేకపోవడంతో నిరాశ వ్యక్తం చేస్తున్నారు . నిజానికి ఒక్కొక్క క్రీడా ప్రాంగణం రెండు ఎకరాల విస్తీర్ణంలో ఉండాలి. కానీ అవి ఎక్కడా కనిపించడం లేదు. రెండు ఎకరాల మైదానం ఉంటే ఆటలకు అనుకూలంగా ఉంటుందని క్రీడాకారులు అభిప్రాయపడుతున్నారు. కొన్ని చోట్ల అయితే చదును చేసి స్తంభాలు ఏర్పాటు చేసి వదిలేశారు. వీటిల్లో వర్షం వస్తే నీరు నిల్వ ఉంటుంది. పైగా క్రీడా ప్రాంగణాలన్నీ గ్రామాలకి దూరంగా ఉన్నాయి. దీంతో క్రీడాకారులు ప్రాక్టీస్ చేయలేకపోతున్నారు. కొన్ని గ్రామాలలో బోర్డులను ఏర్పాటు చేసి మమా అనిపించుకున్నారు. కొన్నిచోట్ల మందుబాబులకు నిలయంగా మారాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలపై దృష్టి పెట్టి అభివృద్ధి చేయాలని క్రీడాకారులు కోరుతున్నారు.

# నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయండి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి**



**అక్షర విజేత, కరీంనగర్:** సామాన్య, పేద, మధ్యతరగతి కుటుంబాల పోషణ కోసం నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి కోరారు. నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు శుక్రవారం కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ కు సీపీఐ నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు ఆకాశాన్నంటుతున్నాయని, సామాన్య పేద, మధ్యతరగతి ప్రజలు కొనలేని పరిస్థితి ఏర్పడుతుందని, కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిత్యవసర వస్తువుల ధరలపై 12% టాక్స్ విధించడంతో వ్యాపారస్తులు ఇష్టారాజ్యంగా ధరలు పెంచి, నిత్యవసర వస్తువులను గోదాముల్లో నిల్వ చేసి ప్రజలను దోపిడీ చేస్తున్నారని, బతుకమ్మ, దసరా పండగల నేపథ్యంలో ప్రజలు నిత్యవసర వస్తువులు కొనాలంటేనే భయపడుతున్నారని, ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని ధరలు విపరీతంగా పెంచడం అత్యంత దారుణమని, ఉల్లిగడ్డ, ఎల్లిగడ్డ, ఆలుగడ్డలు, జీలకర్ర, పప్పులు, వంట నూనెలు, బియ్యం రేట్లు విపరీతంగా పెంచుతున్నారని, ఒకవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డగోలుగా టాక్స్ లు పెంచి ధరల పెరుగుదలకు కారణం అవుతుంటే మరోవైపు వ్యాపారస్తుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని, అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు ధరల నియంత్రణకు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని వెంకటస్వామి పేర్కొన్నారు. తక్షణమే అధికార యంత్రాంగం అధిక ధరల నియంత్రణ కోసం చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ను కోరగా స్పందించిన అదనపు కలెక్టర్ అధికారులతో, వ్యాపారస్తులతో మాట్లాడి ధరల నియంత్రణకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు వెంకటస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపెల్లి రాజు లు తదితరులు పాల్గొన్నారు.

# రేబిస్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**అక్షర విజేత సంగెం** సంగెం మండల స్థానిక వెటర్నరీ డాక్టర్ రాజు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు రేబిస్ వ్యాధి వల్ల కలిగే పరిణామాలు అందుకు సంబంధించి ముందస్తు జాగ్రత్తలు ప్రజలు జంతువుల పట్ల ప్రదానంగా కుక్కకాటు వల్ల రేబిస్ వ్యాధి ఎలా సంక్రామిస్తుంది మనకు తెలియకుండా రేబిస్ వ్యాధి లక్షనాలు ఎలా ఉంటాయి అనే అంశాల పట్ల విద్యార్థులకు చాలా వివరంగా తెలియచేసారు మండల కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉంటాను అని ప్రజలు జంతు సంరక్షణ పట్ల వాటి వల్ల మానవుని పరస్పర సంబంధం పట్ల అవగాహనా కలిగి ఉండాలని కోరారు... ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవరావు గ్రంధపాలకులు రాజకుమార్, అధ్యాపకులు బుచ్చి రెడ్డి, కుమారస్వామి, యాక సాయిలు, నాగరాజు,అనిల్ కుమార్,రాఖీ, మాధవి, సుధీర్ కుమార్, అక్రమ్ అలీ,కార్తీక్, రమాదేవి, విద్యార్తిని, విద్యార్థులు పాల్గొన్నారు..

# నేవీ రాడార్ విషయంలో వదంతులు నమ్మవద్దు

**-ప్రజలను భయ బ్రాంతులకు గురి చెసే యత్నం**

**-నేవీ రాడార్ అనేది దేశ రక్షణకు సంబంధించినది**

**-పర్యావరణం, రేడియేషన్ అంటూ కమ్యూనిస్టుల తప్పుడు ప్రచారం**

**-వదంతులను నమ్మవద్దని స్పష్టం చేసిన మేధావులు**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** నేవీ రాడార్ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలలో భయాందోళనలు కలిగే వదంతులు సృష్టిస్తున్నారని, కమ్యూనిస్టుల తప్పుడు ప్రచారం నమ్మవద్దని మేదావుల సమావేశంలో పేర్కొన్నారు. గురువారం వికారాబాద్ లో నిర్వహించిన సమావేశంలో పలువురు వివిద రంగాలకు చెందిన విద్యావేత్తలు, రిటైర్డ్ ఉద్యోగులు, నాయకులు, విద్యార్దులు, జర్నలిస్టులు పాల్గొని తీర్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ ఏ ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రభుత్వం ముందుకు వచ్చినా, దానిని అడ్డుకునేందుకు కమ్యూనిష్టులు ముందుంటారని ఆరోపించారు. నేవీ రాడార్ అనేది దేశ రక్షణకు సంబందించినదని, దానికి దేశంలో ఎక్కడ ఏ భూమి కావాలన్నా భారత పౌరులు భూమి ఇచ్చేందుకు సిద్ధంగా ఉంటారని చెప్పారు. రెండు సంవత్సరాల పూర్వమే నేవీ రాడార్ అనే ప్రక్రియ మొదలై, అన్ని పార్టీలు, స్థానిక ప్రజలు అక్కడి ధామగుండం ఆలయ భక్తులు, పూజారి రాడార్ కు సహకరించేందుకు సిద్దమయ్యారని చెప్పారు. ఇప్పుడు రాడార్ పనులు ప్రారంబించే ముందు కమ్యూనిస్టు నాయకులు తలదూర్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. నేవీ అధికారులకు, సైంటిస్టులకు తెలియని కొత్త కొత్త అబద్ధపు విషయాలు ప్రజలలోకి చోప్పించేందుకు యత్నిస్తున్నారని అరోపించారు. నేవీ రాడార్ వల్ల పర్యావరణం దెబ్బతింటుందని, చెట్లు నరికేస్తారని, వరదలు వస్తాయని, రేడియేషన్ వచ్చి ప్రజలు రోగాల భారిన పడతారనే అటువంటి అబద్ధాలను ప్రజలకు చెప్పి తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఎవ్వరు ఇలాంటి వదంతులు నమ్మకూడని సూచించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 21 మందికి 25,000/-వేల రూపాయల జరిమానా

**అక్షర విజేత సిద్దిపేట** సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 21, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా గురువారం సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 21 మందికి 25,000/-వేల రూపాయల జరిమాన విధించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# పాఠశాల పరివేక్షణ

**అక్షర విజేత కృష్ణ** కృష్ణ మండలంలోని స్థానిక మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల హిందూపూర్ ను గుడెబల్లూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గౌరవ శ్రీ గణేష్ సింగ్ సార్ పర్యవేక్షించడం జరిగింది పర్యవేక్షణలో భాగంగా 5వ తరగతి ఇంగ్లీష్ క్లాస్ ను చూడడం జరిగింది ఇందులో TOGETHER WE LIVE అనే పాఠమును 45 నిమిషాల పాటు విని పిల్లలతో ఇంటరాక్ట్ అయి వారితో సమాధానాలను రాబట్టి సంతృప్తి వ్యక్తం చేశారు పాఠశాల ఉపాధ్యాయులకు చేసిన సూచనలు విషయాల వారీగా పీరియడ్ ప్లాన్లు తయారు చేసుకోవాలి టీచింగ్ డైరీని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తప్పనిసరిగా వ్రాయాలి రెండవ 45 నిమిషాలు కచ్చితంగా వర్క్ షీట్స్ ను విద్యార్థులతో పూర్తి చేయించాలి తరగతి గది బోధన సమయంలో TLM ను ఉపయోగించాలి ఒక పీరియడ్ తప్పకుండా గ్రంథాలయానికి కేటాయించాలి ఇట్టి సమావేశంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యం. ఆర్.అజయ్ ఉపాధ్యాయులు శ్రీమతి. జ్యోతి, శ్రీ.ఉమేష్, శ్రీ.హనుమదాసు, శ్రీమతి.ప్రశాంతి,శివరాజ్,కుమారి కస్తూరి,వెంకటేష్ గార్లు పాల్గొనడం జరిగింది.

# మాకు ఉద్యోగ భద్రత కల్పించండి

**-ఔట్సోర్సింగ్ ఉద్యోగులు**




**అక్షర విజేత సిద్దిపేట** ప్రొఫెసర్ ఎం కోదండరాం ఎమ్మెల్సీ సన్మాన సభ సిద్దిపేట జిల్లా కేంద్రం టీఎన్జీవో భవన్లో నిర్వహించబడింది ఈ సందర్భంగా ఔట్సోర్సింగ్ స్టేట్ జేఏసి ఆర్ డబ్ల్యూ ఎస్ మిషన్ భగీరథ సిద్దిపేట, భూ సేకరణ రెవెన్యూ ఉద్యోగులు ఎస్ సి, ఎస్ టి, బి సి, ఐ సి డి లు ఎస్ డిపార్ట్మెంట్స్ కి సంబంధించిన ఉద్యోగులు పెండింగ్లో ఉన్న జీతాలు మరియు ఉద్యోగ భద్రత గురించి కోదండరాం ని కలిసి వారికి విన్నవించుకోవడం జరిగింది. సార్ ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఔట్ సోర్సింగ్ ప్రెసిడెంట్ పొన్నమల్ల యాదగిరి, స్టేట్ జేఏసీ చైర్మన్ పుల్లగూర్ల రాజిరెడ్డి మరియు సాది మహమ్మద్ వసియోద్దిన్ రాజు, బాలరాజు, తిరుపతి ,రాజమల్లు, బిక్షపతి రవికుమార్, శ్రీనివాస్ చారి, జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వైజ్ఞానిక సదస్సుల ద్వారా మేదస్సు పెరుగుతుంది

**- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్**



**అక్షర విజేత, కరీంనగర్:** యువతలో ఉన్న మేధస్సును పెంపొందించడానికి వైజ్ఞానిక సదస్సులు ఎంతగానో దోహదపడతాయని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలో భాగంగా శుక్రవారం జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా సైన్స్ మ్యూజియం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించి, వైజ్ఞానిక ప్రదర్శన గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయటానికి వైజ్ఞానిక సదస్సులు ఎంత గానో దోహదపడతాయని అన్నారు. వైజ్ఞానిక ప్రదర్శన ద్వారా విజ్ఞానం పెరుగుతుందని అన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెండు రోజులు యువజన ఉత్సవాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. యువజన ఉత్సవాల్లో ప్రతిభ కనపరచిన వారిని రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా సైన్స్ అధికారి కె జైపాల్, రాష్ట్ర ఉత్తమ యువజన అవార్డు గ్రహీత సత్తి నేని శ్రీనివాస్ యువజన, స్వచ్ఛంద, మహిళ సంఘాల ప్రతినిధులు పలు కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించండి



**అక్షర విజేత సిద్దిపేట** కల్యాణ లక్ష్మీ , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ లో భాగంగా దుబ్బాక లో గురువారంరోజు జరిగిన ఘర్షణ వాతావరణంకు కారకులైన అధికారుపై చర్య తీసుకోవాలని, ప్రోటోకాల్ నిబంధనలు పాటించాలని శుక్రవారం రోజు సిద్దిపేట పాల సాయిరాం అన్న నాయకత్వంలో దుబ్బాక నియోజకవర్గం బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ కి,కమీషనర్ ఆఫ్ పోలీసు కి ఫిర్యాదు చేయడం జరిగింది.

# కస్తూరిబా మోడల్ స్కూల్ సందర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**అక్షర విజేత, మానకొండూరు:** మానకొండూరు నియోజకవర్గం బెజ్జంకి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల మరియు తెలంగాణ మోడల్ స్కూల్ ని మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించారు కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనం పూర్తి చేయడానికి జిల్లా కలెక్టర్ నిధుల నుండి నిధులు మంజూరు చేయించమని త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తి భవనం అందుబాటులోకి తీసుకువస్తామన్నారు పాఠశాల ఆవరణలో నీరు నిల్వ ఉండటం వల్ల వెంటనే మట్టి పోయించాలని ఎంపీడీవోను ఆదేశించారు తెలంగాణ మోడల్ స్కూల్ లో విద్యార్థుల మధ్యహ్న భోజనం తయారీ కోసం ఎమ్మెల్యే స్వంత నిధులతో సిలిండర్ మరియు గ్యాస్ స్టవ్ అందించారు అలాగే పాఠశాల లో డైనింగ్ హాల్ నిర్మాణం కోసం కలెక్టర్ నిధుల ద్వారా నిధులు మంజూరు చేయిస్తామన్నారు.

# ఉత్సాహంగా సాగిన వయోవృద్ధుల వాక్ థాన్




**అక్షర విజేత, కరీంనగర్:** అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో వయోవృద్ధుల వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం వయోవృద్ధులకు "వాక్ థాన్" కార్యక్రమం నిర్వహించారు. మహాత్మ జ్యోతిబాపూలే మైదానం నుండి కలెక్టరేట్ వరకు సాగిన ఈ ర్యాలీలో వృద్ధులుఉత్సాహంగా పాల్గొన్నారు. కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ వాక్ థాన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వయోవృద్ధులు నిత్యం యోగా, వ్యాయామం తప్పనిసరిగా చేయాలని సూచించారు. నడక ద్వారా వయోవృద్ధులు ఉల్లాసంగా జీవించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి, వయోవృద్ధుల సంక్షేమ సంఘాల బాధ్యులు సముద్రాల జనార్ధన్ రావు, మోసం అంజయ్య, పెండ్యాల కేశవరెడ్డి, సిడిపివో సబిత, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, డిహెచ్ఈడబ్ల్యా కోఆర్డినేటర్ శ్రీలత, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేయించిన పిఎసిఎస్ చర్మాన్ చింతల వెంకటరామిరెడ్డి.!!

**అక్షర విజేత, శివంపేట.** శివంపేట్ మండల కేంద్రంలోని కొంతన్ పల్లి గ్రామానికి చెందిన వెంకీ పోచమ్మ గత కొన్ని రోజులు నుండి అనారోగ్యంతో బాధపడుతూ నిన్న సాయంత్రం మరణించడం జరిగింది. ఈ సంఘటన గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న శివంపేట మండల పిఎసిఎస్చైచర్మాన్ చింతల వెంకట్రాంరెడ్డి 5000 రూపాలు ఆర్థిక సహాయం వెంకట్రాంరెడ్డి తల్లి చింతల నరసమ్మ చేతుల మీదుగా వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయించారు.ఈ కార్యక్రమంలో గొల్ల మధు యాదవ్,చింతల దుర్గారెడ్డి, బొల్లారం కుమార్, గొల్ల



యాదగిరి,వంకి శ్రీనివాస్, కాలకంటి నాగరాజ్, వంకి అశోక్,ప్రశాంత్,శ్రీధర్,వెంకటేష్, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలి



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** బెల్లంపల్లి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం తాళ్లగురిజాల యందు పోషణ మాసం సందర్భంగా రాష్ట్రీయ బాల్ స్వస్థ్య కార్యక్రమం ఆధ్వర్యంలో షేంషర్ నగర్ పీహెచ్సీ వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. 9,10, ఇంటర్ మొదటి, రెండవ సంవత్సర విద్యార్థుల్లో 55 మందికి హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారికి తగిన సలహాలు సూచనలను వైద్యులు ఇచ్చారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి స్వరూప రాణి మాట్లాడుతూ బాలికలు బాగా చదువుకొని అన్ని రంగాలలో ముందు ఉండాలని, ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా బాగా మానసికంగా చాలా దృఢంగా ఉండాలి అని అదేవిధంగా మంచి పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రసన్న, కే.పుష్పాలత, విష్ణు ప్రియ, ప్రభావతి, పోషణ అభియాన్ డిస్టిక్ కో ఆర్డినేటర్ రజిత, సుజాత, మౌనిక, ఆర్బీఎస్కే వైద్యులు డా.రామకృష్ణ , మెడికల్ ఆఫీసర్ శిరీష, ల్యాబ్ టెక్నీషియన్ వినోద్, ఏఎన్ఎం లు సరిత, స్నేహ, కేజీబీవీ ఎస్ఓ రజిత అంగన్వాడీ టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తాం -వన్ టౌన్ సీఐ దేవయ్య

**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** ఉత్తమ పోలీస్ స్టేషన్ ల జాబితాలో తెలంగాణ రాష్ట్రంలోనే బెల్లంపల్లి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ మూడోవ స్థానానికి ఎంపికవడం, రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం గర్వకారణంగా ఉందని ఎస్హెచ్ఓ దేవయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలోని ప్రెస్ క్లబ్ సభ్యులు సీఐ దేవయ్యను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ స్టేషన్ ఈ ఘనతను సాధించడానికి రామగుండం పోలీస్ కమిషనరేట్ ఉన్నతాధికారులు ఎంతో సహకారం అందించారన్నారు. నేరాల నియంత్రణ, కేసుల నమోదు, ఛేదన, తక్షణ విచారణ, పరిశోధన, శిక్షలు పడేలా చూడడం, చట్టాల అమలు, తదితర అంశాలలో తనతో పాటు కృషిచేసిన సిబ్బందిని అభినందించారు. పట్టణ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ, రానున్న రోజుల్లో మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కె. సదానందం, కార్యదర్శి మనోజ్ కుమార్ పాండే, సుభాన్,




ఉపాధ్యక్షులు దండ బోయిన భాస్కర్, రమేష్, ట్రెజరర్ నవీన్, సభ్యులు ఎం, భాస్కర్, శ్రవణ్ కుమార్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# దైవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలి



**-దేవుడు లేనిదే సృష్టి లేదని ప్రతి ఒక్కరు నమ్మాలి**

**-రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** సమాజంలో ప్రతి ఒక్కరు దైవచింతలలో పాలుపంచుకోవాలని దేవుడు ఒక్కడే దేవుడు లేనిదే సృష్టి లేదని ప్రతి ఒక్కరూ నమ్మాల్సిన అవసరం ఎంతైనా ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పేట మండలం లో రాళ్ల గుడిపల్లి గ్రామంలో మెతిడిస్ట్ చర్చి నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కూడా దేవాలయాలు నిర్మించుకోవాలని ప్రతినిత్యం భగవంతుని కొలుస్తే మనసు ప్రశాంతత ఉల్లాసంగా ఉంటుందని ఆయన అన్నారు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య తో పాటు ఆయన కుమార్తె డాక్టర్ శ్వేత కిషోర్ కుమార్ లు కలిసి చర్చి నిర్మాణానికి రెండు లక్షల నగదు మూడు లక్షల సామాగ్రి ఇప్పించేందుకు ముందుకు వచ్చారు గ్రామస్తులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ విద్యార్థి సంఘం కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ్ కుమార్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ బి నర్సింలు గుప్తా డిసిసిబి డైరెక్టర్ పట్లోళ్ల అంజిరెడ్డి ఆర్ రమేష్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెరుకుల రాజేందర్ రమేష్ ఎం అంజయ్య రామచంద్రి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ డి లక్ష్మయ్య భీమారెడ్డి ఆశి రెడ్డి పాస్టర్లు ఏలియా అంజయ్య అడివయ్యా రమేష్ నారాయణ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు శుభ్రతనే వ్యక్తిగత శుభ్రత

**-స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో పాల్గొన్న**

**- జే.ఎస్. రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ సతీష్ రాజు.**




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి జిల్లా కేంద్రం లోని ప్రగతి ఐటిఐ కాలేజీలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం జే.ఎస్. రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు వ్యక్తిగత శుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సతీష్ రాజు విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా వ్యక్తిగత శుభ్రత అంటే వ్యక్తిగత మరుగుదొడ్లను ఉపయోగించడం, కాలకృత్యాల తర్వాత భోజనానికి ముందు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవడం, ప్రతిరోజు స్నానం చేయడం, ఉతికిన బట్టలు ధరించడం కళాశాలలో విద్యార్థులు కాగితాలు, ఇతర చెత్త చెదారం తరగతి గదులలో వేయకుండా డస్ట్ బిన్ లను ఉపయోగించాలని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత అంటే కాలనీలలో సందులు, కాలనీ చివరల, మూలలు, మోరీలు, మురుగు కాలువలలో, ఇతర ప్రజలు సంచరించే ప్రాంతంలో చెత్త వేయరాదని నిర్దేశించిన ప్రాంతంలోనే లేదా గ్రామపంచాయతీ ట్రాక్టర్లు మన కాలనీలోకి వచ్చినప్పుడు తడి చెత్త అంటే పండ్ల వ్యర్థాలు, కూరగాయల వ్యర్థాలు పొడి చెత్త అంటే ప్లాస్టిక్ సీసాలు, వ్యర్థాలు, ఇతర చెత్తాచెదారం వేరువేరుగా వేయాలని కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో వివరించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థుల కోసం రూపొందించిన డెటాల్ హైజియా యాప్ ను సెల్ ఫోన్ లో డౌన్లోడ్ చేసుకుని దాని ద్వారా కూడా పరిశుభ్రత గురించి తెలుసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో జెఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు సతీష్ రాజు, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ , మహిమ రాజు, కిరణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు మానుకోవాలి

**-అధైర్య పడకండి అండగా ఉంటాం .మాజీ ఎమ్మెల్యేలు కందాళ, సండ్ర**



**తిరుమలాయపాలెం అక్షర విజేత** జల్లేపల్లి గ్రామంలో ఇటీవల గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా జరిగిన ఘర్షణలో అక్రమంగా పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న బెయిల్ పై విడుదల కాగా స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న భాష బోయిన వీరన్న స్వగ్రామం జల్లేపల్లి లో మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి సండ్ర వెంకట వీరయ్య తో కలిసి వీరన్నను పరామర్శించి కుటుంబ సభ్యులకి ధైర్యం చెప్పారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు పోలీసులపై ఒత్తిడి చేసి కేసులు పెట్టి వేధిస్తున్నారని ఇలాంటి సంస్కృతి మానుకోవాలని పాలక ప్రభుత్వాలు ప్రజారంజక ప్రభుత్వాన్ని నడిపి ప్రజల మనలు పొందాలని అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెడితే ప్రజలు విశ్వసించరు అని అన్నారు. పార్టీ కార్యకర్తలు ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని తాము అండగా ఉంటామని తెలిపారు. ఏ అవసరం వచ్చినా అర్ధరాత్రి అయినా ఫోన్ చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల అధ్యక్షుడు వీరయ్య, చావా వేణు, ఆర్మీ రవి, కొప్పుల ఉపేందర్ రెడ్డి రంగాపురం బాలకృష్ణ గౌడ్ మచ్చనాయక్ తో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు కొనసాగిద్దాం

**-ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాబుజీ జయంతి ఉత్సవాలు**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి జిల్లా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ వారు మాట్లాడుతూ మన తెలంగాణలోనీ మూడున్నర కోట్ల మంది అణగారిన వర్గాల ఆస్తి, ఆర్తి, చైతన్య దీప్తి, మన పేదల రాజ్యం తీసుకురావడానికి మహా ప్రేరణ కొండా లక్ష్మణ్ బాబుజి పేర్కొన్నారు, తెలంగాణ రాష్ట్రానికి దాస్య విముక్తి కలిగించిన నాయకులలో కొండా లక్ష్మణ్ బాబూజీ కూడా ఒకరని, ఆయన ఒక నిరుపేద చేనేత కుటుంబంలో జన్మించి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రివర్యులుగా పనిచేసి మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పీకర్ గా పనిచేసిన కొండ లక్ష్మణ్ బాబుజి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో పోరాటాలో పాల్గొని ఈ తెలంగాణ సమాజానికి జై తెలంగాణ అనే నినాదాన్ని ఇచ్చారు, భూమికోసం, భుక్తి కోసం, నిజాం పాలన అంతం చేయడం కోసం చేసిన ఆనాటి ముల్కీ ఉద్యమం నుంచి నేటి తెలంగాణ ఉద్యమ పోరాటాలలో ఆయన ప్రస్థానం ప్రత్యేకంగా ఉంది అని తెలియజేశారు. మూడున్నర కోట్ల బీసీ ఎస్సీ ఎస్టీ పేద ప్రజల రాజ్యాధికారం కోసం నిత్యం ఆలోచిస్తూ పరితపించేవారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నత్తి సుధాకర్,అశోక్ మహారాజ్, ఈశ్వర్, కురుమన్న, నాగరాజు,చిన్న రాములు,నరేష్, ఎల్లస్వామి, తరుణ్, శశి, వికాస్,శ్రీను,కిరణ్,రాముడు, రాము, లక్ష్మణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

# 9 నెలల్లో ఎన్ని నిధులు తెచ్చారో ఎమ్మెల్యే చెప్పాలి

**-నూతన మార్కెట్ కు కాకా పేరును వ్యతిరేకిస్తున్నాం -పది రోజులు అందుబాటులో ఉంటాననడం హాస్యాస్పదం**

**-ఇకనైనా సమస్యలపై ఎమ్మెల్యే ద్రుష్టి సారించాలి**




**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** బెల్లంపల్లిలో స్థిర నివాసం ఏర్పరచుకొని నిత్యం ప్రజలకు అండగా ఉంటానని ఎన్నికల్లో మాయమాటలు చెప్పి గెలిచిన ఎమ్మెల్యే వినోద్ ఇప్పుడు మాట మార్చి నెలలో ఐదు రోజులు మాత్రమే అందుబాటులో ఉంటానని అనడం ప్రజలను మోసగించడమేనని బెల్లంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ అన్నారు. పట్టణంలోని టేకుల బస్తీలో గల ప్రెస్ క్లబ్లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో కూరగాయల వ్యాపారులు వర్షాకాలం వేసవికాలం ఇబ్బందులు పడుతున్నారని ఆలోచించి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వారి కష్టాలు తీర్చాలని సదుద్దేశంతో ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నిధులు తీసుకొని వచ్చి నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణాన్ని 2018లో ప్రారంభించడం జరిగిందన్నారు. కాగా ఇటీవల ప్రారంభించిన మార్కెట్ కు కాకా వెంకటస్వామి పేరు పెట్టాలని మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత అనడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని సుదర్శన్ అన్నారు. కూరగాయల మార్కెట్ నిర్మాణనికి కాక వెంకటస్వామికి అయన వారసులు చేసింది ఏమీ లేదని, కేవలం కాకా కుటుంబ సభ్యుల మన్ననలు పొందడానికి చైర్మన్ జక్కుల శ్వేత పరితపిస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ భిక్షతో మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన ఆమె అధికారంలోకి వచ్చిన రెండవ రోజునే కాంగ్రెస్ పార్టీలో చేరడం చూస్తుంటే తిన్నింటి వాసాలు లెక్కించడం అంటే ఇదేనేమోనని అనిపిస్తుందని తీవ్రంగా విమర్శించారు.

## నెలలో పది రోజులు ఉంటానని ఎమ్మెల్యే అనడం హాస్యాస్పదం

పట్టణంలోనే స్థిరనివాసం ఏర్పరచుకుంటానని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఈ నెలలో ఐదు రోజులు ఉన్నాను, ఆ 8 రోజులు ఉన్నాను అంటూ వివిధ సమావేశాల్లో చెప్పుకోవడం సిగ్గుచేటు విషయమని, శాసనసభ్యులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండడానికి ప్రయత్నించాలి గాని, నెలలో కొద్ది రోజులు మాత్రమే ఉంటానని చెప్పుకోవడం ఆయన విజ్ఞతకే వదిలి వేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే చెప్పిన లెక్కల ప్రకారం ఐదు సంవత్సరాలలో ఆయన ఎన్ని రోజులు ప్రజలకు ఎమ్మెల్యేగా సేవలందిస్తాడో ప్రజలే ఆలోచించాలని అన్నారు.

## 9 నెలల్లో ఎన్ని నిధులు తెచ్చారో ఎమ్మెల్యే చెప్పాలి

మంచినీటి పథకానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులనే ప్రస్తుతం తీసుకువచ్చి, కాంగ్రెస్ ప్రభుత్వమే నిధులు మంజూరు చేసిందని చెప్పుకోవడం ఏంటన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లో నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్ని నిధులు తీసుకువచ్చారో లెక్కలతో సహా చూపించడానికి సిద్ధమేనా? అని ఎమ్మెల్యే ను ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిలో 100 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయడం ఇంతవరకు చేయలేదని, మిగిలిపోయిన రెండు వేల మందికి ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల పట్టాలు అందించలేక పోయిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో 350 ఎకరాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తే, వాటిల్లోకి పరిశ్రమలను తీసుకురావడానికి ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు. సింగరేణి కార్మికులకు సింగరేణి విద్యుత్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని లేదంటే ప్రత్యాయమ ఏర్పాట్లు చేసి విద్యుత్ అందించాలని వారు డిమాండ్ చేశారు.

ఇప్పటికైనా ఎమ్మెల్యే వినోద్, మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత లు ప్రజల సమస్యలపై ద్రుష్టి సారించాలన్నారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సమస్యలపై ప్రశ్నించి ప్రజలకు అండగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మద్దెల గోపి, ఆలీ,సబ్బని అరుణ్, చంద్రశేఖర్, సంబోధి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయించిన ఆపద్బాంధవుడు!

**-జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.!!**



**అక్షర విజేత, శివంపేట.** శివంపేట్ మండల కేంద్రంలోని కొంతాన్ పల్లి గ్రామంలో వంకి పోచమ్మ కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ నిన్న మరణించడం జరిగింది .గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు శివంపేట తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా తన సొంత నిధులనుండి 5000 రూపాయలను స్థానిక బిఆర్ఎస్ నాయకుల చేతుల మీదగా అందజేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ జంగం దేవలింగం, మాజీ ఎంపిటిసి ఆకుల ఇంద్ర శ్రీనివాస్, వంకి అంజయ్య ఉప్పరి నర్సింలు ,వంకి అశోక్, వంకి శ్రీనివాస్, వంకి అశోక్ , అంకర్ల వీరయ్య, రాయేల్లి నరేష్, గొల్ల మధు , గ్రామస్తులు మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంట సాగు చేస్తే రైతులకు లాభం

**-వ్యవసాయ శాఖ అధికారి దినకర్...**



**అక్షర విజేత/ మరికల్** యాసంగి పంటలో మొక్కజొన్న పంట సాగు చేస్తే రైతులకు లాభసాటిగా ఉంటుందని పి జె టి ఎస్ ఏ యు ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ నరేష్ కుమార్ ,డాక్టర్ సునీల్ కుమారులు తెలిపారు. శుక్రవారం నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో ని వ్యవసాయ రైతు వేదికలో మొక్కజొన్న పంట సాగు పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులు ముందుకు వచ్చి యాసంగి పంటలో మొక్కజొన్న పంటను తమ భూముల్లో సాగు చేయాలని సూచన సలహాలను ఇచ్చారు. సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి దినకర్, విస్తీర్ణ అధికారి పరశురాం వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ప్రాధాన్యత బిజెపితోనే సాధ్యం

**-మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన నరేంద్ర మోడీ**

**-సభ్యత్వ ఇంచార్జ్ వారణాసి కల్పన**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి జిల్లా చిమనగుంటపల్లి అంకూర్ గ్రామాలలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సభ్యత్వ ఇంచార్జ్ వారణాసి కల్పన పాల్గొనటం జరిగింది. ఇంటింటికి వెళ్లి సభ్యత్వాలను చేయిస్తూ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రధానమంత్రి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం ఆర్థిక రంగంలో 5వ స్థానంలో ఉందని ఆయుధ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధిస్తుందని ఆయుధాలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోకుండా ఆత్మనిర్భరత ద్వారా దేశంలోనే విడి భాగాలను తయారు చేస్తూ ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిందని 80 కోట్లకు పైగా ఉచితరేషన్ ,50 లక్షల మందికి పీఎం స్వనిది యోజన కింద వీధి వ్యాపారులకు రుణం అందిస్తుందని ,10 కోట్లకు పైగా ఉచిత ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ ఇచ్చిందని 12 కోట్లు మరుగుదొడ్లు, మహిళలకి పార్లమెంటులో 33% రిజర్వేషన్ కల్పించిన ఘనత నరేంద్ర మోడీకి దక్కుతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో చిమనగుంటపల్లి బిజెపి నాయకులు సత్యనారాయణ రెడ్డి ,జైపాల్ రెడ్డి, భూత్ అధ్యక్షులు ,అంకుర్ బిజెపి నాయకులు రంజిత్ ,రాజేందర్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# బిఎస్పీపార్టీ ఆధ్వర్యంలో సన్మానం



అక్షర విజేత కృష్ణ నూతన క్రిష్ణ మండల ( ప్రింట్ మీడియా ) విలేకరి ( పత్రిక ) సంఘం అధ్యక్షులుగా నియమితులైన సంతోష్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అని తెలిపారు జిల్లా కోశాధికారి కర్క్ బస్వరాజు , క్రిష్ణ మండల అధ్యక్షులు మల్లికార్జున్ , ప్రధాన కార్యదర్శి క్రిష్ణయ్య , సహాయ కార్యదర్శి రవి , మండల కన్వీనర్ అనీల్, దేవేందర్ సభ్యులు పాల్గొన్నారు

# పోషణ లోపం లేకుండా ఉండే గ్రామాలే అంగన్వాడీల లక్ష్యం కావాలి

-అంగన్వాడీ సూపర్వైజర్ మాధవి



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: పోషణ లోపం లేకుండా ఉండే గ్రామాలే అంగన్వాడీల లక్ష్యం కావాలని అంగన్వాడీ సూపర్వైజర్ మాధవి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని వేములపల్లి అంగన్వాడీ కేంద్రంలో సెక్టార్ లెవెల్ లో శుక్రవారం పోషణ మాసోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి అంగన్వాడీ సూపర్వైజర్ మాధవి గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు, పిల్లలు రక్తహీనతకు గురికాకుండా ఉండాలంటే ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్లు తీసుకోవాలని, అలా తీసుకున్నప్పుడే బాలింతలు ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారన్నారు. గ్రోత్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పిల్లల బరువులను తీయడం, అలాగే వయసుకు తగిన బరువు..ఎత్తుకు తగిన బరువు లేని వారిని గుర్తించి తీవ్ర పోషణ లోపంతో కూడిన పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో బాలాంతం ప్లేస్ ఇచ్చి గృహ సందర్శన ద్వారా పిల్లలకు, వారి తల్లులకు సరైన పోషకాహారం ఇవ్వాలని అంగన్వాడీలకు ఆమె తగు సూచనలు చేశారు. అలాగే పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి మెడికల్ ఆఫీసర్ తోని ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, స్కూల్ టీచర్లు, ఆశాలు, గర్భిణీలు, తల్లులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బాపూజీ జయంతి వేడుకలు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి కాగజ్ నగర్ పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.

# భారీగా ఎండు గంజాయిని పట్టుకున్న మరిపెడ పోలీసులు



అక్షర విజేత మరిపెడ:- మరిపెడ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న సందర్భంలో విశ్వాసనీయ సమాచారం మేరకు కారులో తనిఖీ చేయగా ఎండు గంజాయి ప్యాకెట్స్ 61 బరువు 31,75,000/- విలువ గల ఎండు గంజాయి పట్టుకున్న మరిపెడ పోలీసులు హైదరాబాద్ కు తరలిస్తుండగా మరిపెడ మండలంలోని గాలివారి గూడెం వద్ద గంజాయిని స్వాదీనం చేసుకున్నారు.నిందితుడిని రిమాండ్ కి తరలించగా కారు స్వాదీనం చేసుకున్న పోలీసులు.వివరాలు వెల్లడించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు గాలివారిగూడెం స్టేజ్ ఏ ఎన్ ఆర్ గార్డెన్ సమీపంలోని వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితుడిని పట్టుకుని అతని వద్ద నుంచి 127 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

నిందితుల వివరాల సోడి నాగేశ్వర రావు తండ్రి హెమేశ్వర్, కొయ, రెవెన్యూ డిపార్ట్మెంట్ ఉద్యోగి అసీర్ గూడెం, కుంటా మండలం, సుకుమా జిల్లా, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రానికి చెందినవారు.

అనంతరం గంజాయి పట్టుకోవడం లొ చాకచక్యంగా విధులు నిర్వహించిన అధికారులు సిబ్బందికి రివార్డ్స్ అందించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ విలేకరుల సమావేశంలో సిఐ రాజ్ కుమార్ గౌడ్ ఎస్సైలు సతీష్ గౌడ్ సంతోష్ కుమార్ అశోక్ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు



అక్షరవిజేత,టేక్మాల్ : జిల్లా పరిషత్ సీఈవో ఎల్లయ్య , డిప్యూటీ సీఈవో రంగాచార్యులు టేక్మాల్ ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం పలు రికార్డులను వారు పరిశీలించారు.కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటి వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. సీఈవో ఎల్లయ్య మాట్లాడుతూ వార్షిక తనిఖీల్లో భాగంగా పలు రికార్డులను తనిఖీ చేసినట్టు ఆయన తెలిపారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విట్టల్, ఎంపీఓ రియాజుద్దీన్,మండల పర్యవేక్షులు రఘునాథ్ రావు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి లో ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం భూమి పూజ



అక్షర విజేత: చిగురుమామిడి చిగురుమామిడి మండల కేంద్రంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనలతో మంజూరైన రూ.5 లక్షలతో ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం శుక్రవారం ఎంపీడీవో మహమ్మద్ ఖాజామొయినుద్దీన్, తహసీల్దార్ ముద్దసాని రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి లు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఖాజామొయినుద్దీన్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. త్వరలోనే ఓపెన్ జిమ్ను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రజాపాలన ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలు వ్యాయామం చేసుకునేందుకు వీలుగా ఈ ఓపెన్ జిమ్ను ఏర్పాటు చేయించినట్లు చెప్పారు. గత ప్రభుత్వాల హయాంలో అభివృద్ధి కోసం తిరగాలంటే చెప్పులు అరిగేవని, ప్రజాపాలన ప్రభుత్వం ప్రభుత్వం వచ్చాక ప్రజా సంరక్షణతోపాటు నియోజకవర్గ అభివృద్ధికి వేల కోట్లతో మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కంది తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఏఈ నిరంజన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కాల్వ రమేష్, గ్రామశాఖ అధ్యక్షుడు వంగ కనకయ్య, జిల్లా అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, మండల మహిళా అధ్యక్షురాలు పోలు స్వప్న, మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ షాబొద్దీన్, నాయకులు దోమ శ్రీనివాస్ రెడ్డి, కవ్వంపల్లి సంజీవ్, జిల్లెల్ల రమేష్, భగవాన్ ప్రసాద్, దుళిమిట్ట నర్సింహారెడ్డి, అనుమోజు బాలకృష్ణాచారి, పోలు శ్రీనివాస్, పన్యాల భూపతి రెడ్డి, మోర ప్రవీణ్ కుమార్, బండోజు సదానందచారి, పిట్టల తిరుపతి, బండారుపెల్లి అంజనేయగౌడ్ తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలను సందర్శించిన విద్యాశాఖ అధికారి

- ఎంఈఓ అనితా దేవి



అక్షర విజేత మరిపెడ:- మరిపెడ మండలంలోని ఎంపీపీ ఎస్ రాంపురం పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి అనితా దేవి శుక్రవారం సందర్శించడం జరిగింది. విద్యార్థుల యొక్క ఆక్టివిటీస్ క్లాస్ రూమ్ టీచింగ్ ను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అంద జేశారు.అదేవిధంగా క్విజ్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షం, ఉపాధ్యాయులు లక్ష్మయ్య, ప్రసన్నవాణి, గుర్రం వెంకన్న, రవికుమార్ ,సిఆర్పి శ్రీను, పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గండ్ర ఆత్మీయ పరామర్శ...



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న మల్సాని రాధమ్మ, మల్సాని లింగారావు మరియు గుండ్లకర్తి మాజీ సర్పంచ్ కొరికల తిరుపతి ని పరామర్శించి ,ధైర్యం చెప్పిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

అదే విధంగా మొగుళ్ళపల్లి మండలంలో ఇటీవల మరణించిన మొగుళ్ళపల్లి వాస్తవ్యులు కీ.శే దండు తిరుపతి, కీ.శే. శనిగరపు రాజయ్య,కీ.శే.ఎర్రం లక్ష్మయ్య మరియు బంగ్లపల్లి గ్రామ వాస్తవ్యులు అన్నబోయిన చంద్రయ్య కుటుంబ సభ్యులను.. మరియు అదే విధంగా పిడిసిల్ల గ్రామ వాస్తవ్యులు,మాజీ సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ నాన్నమ్మ నైనకంటి రుక్కమ్మ మరణించగా వారి పార్థీవ దేహాన్నికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు బల్గురి తిరుపతి రావు,మాజీ జడ్పీటిసి జొరుక సదయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేష్,కో ఆప్షన్ సభ్యులు రహీమ్,మాజీ సర్పంచ్ అన్నారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముదుపు రవి,గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం రాజు చేలిక సురేష్, యాకూబ్, రామ్ రెడ్డి మరియు మండల నాయకులు బొయిని స్వామి,చెక్క శ్రీధర్, అన్నరెడ్డి, గుడిమల్ల రమేష్, శనిగరపు శ్రీనివాస్,కొరికీల తిరుపతి,రవీందర్ రావు,జగ్గారావు,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు...

# కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహా ఆవష్కరణ



**అక్షర విజేత: బోథ్** దివంగత నేత తెలంగాణ గాంధీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని బోథ్ మండల కేంద్రము లో బస్టాండ్ సెంటర్లో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ఆవిష్కరించారు పద్మశాలి కుల బాంధవుల ఆచార వ్యవహారాల మధ్య జ్యోతి ప్రజ్వలన చేసి, నేతన్నలు అల్లిన వస్త్రంతో సత్కరించి ఎమ్మెల్యే అనిల్ జాదవ్, రాజయ్య లను వేదిక పైకి అతిథులను ఆహ్వానించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తో తనకు అవినాభావ సంబంధం ఉందని, భావసారుభ్యత కలిగిన వారసుడనని, సామాజిక వెలువేతకు, వెనుకబడిన వర్గాల ఐక్యతే కొండా లక్ష్మణ్ బాపూజీకి మనం అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన గాందేయవాదంలోనే ఉంటూ, కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ ప్రత్యేక తెలంగాణ కోసం 1969 నుండి ఉద్యమాన్ని ప్రారంభించారని, ప్రత్యేక తెలంగాణ కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసి జీవితం చివరి వరకు ఆచరణాత్మకంగా తెలంగాణ వాదం వైపు నిలబడ్డారని గుర్తు చేశారు, ఈ దేశంలో స్వతంత్ర కాలం నుంచి ప్రస్తుత తెలంగాణ ఉద్యమం వరకు ఐదు రకాల ఉద్యమాల్లో పాల్గొని విజయాలు సాధించారని ఆయన స్పూర్తితోనే చట్టసభలే ప్రజా సమస్యల పరిష్కార కేంద్రాలుగా మార్చాలని చట్టసభల్లో నాయకులు పదవుల కంటే ప్రజా సమస్యల పరిష్కారానికి ఎక్కువగా కృషి చేయాలని పిలుపునిచ్చారని ఆచరణాత్మకంగా దానిని నిరూపించి మంత్రివర్గంలో ఉన్నాడు చేనేతలకు చిన్న తరహా పరిశ్రమలకు ఉతం ఇచ్చారని ఇది ఆయన గొప్పతనం అని పేర్కొన్నారు, తెలంగాణ గాంధీ గా పేరొందిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నెలకొల్పే విధంగా ప్రభుత్వానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజల కోరికను నివేదిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షురాలు మంచి కుంట్ల ఆశమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, పిఎసిఎస్ డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్, లోలపు పోశెట్టి, చట్ల ఉమేష్, మాజీ ఎంపిపి తుల శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ ఎంపిటిసి షేక్ రజియా బేగం నాజర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాధర్, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు మెరుగు భోజన్న, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుద్దుల అరుణ్ రెడ్డి, పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకత్వం, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని మండలాల నుంచి గ్రామాల నుంచి వచ్చిన కొండ లక్ష్మణ్ బాపూజీ అభిమానులు, పద్మశాలి సంఘం నాయకులు, బోత్ పట్టణ పుర ప్రముఖులు హాజరయ్యారు

# జాతీయ స్థాయి ఖోఖో జట్టు కి నిర్వాహకుడిగా శివకుమార్

## -పాత ఇస్సిపేట గ్రామవాసికి జాతీయస్థాయిలో అరుదైనా గౌరవం

**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** మొగుళ్ళపల్లి మండలం లోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన పాడుగుల సంపత్-రాజేశ్వరి లా కుమారుడు పాడుగుల శివకుమార్ సెప్టెంబర్ నెల 13నుంచి 15వరకు రాష్టస్తాయి ఖోఖో పోటీలకు నిర్వాహకుడిగా చేసి రాష్టం మొత్తం తనవైపు మల్లెల చేసాడు. ఆ పోటీలకు వచ్చిన రాష్ట్ర ఖోఖో సంఘం అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, కార్యదర్శి, నాతి కృష్ణమూర్తి, హైదరాబాద్ జిల్లా ఖోఖో సంఘం, పులి కిషోర్, పోషప్ప తన ప్రతిభ గుర్తించి జాతీయ స్థాయి ఖోఖో జట్టుకి నిర్వాహకుడిగా ఎంపిక చేసారు ఈ నెల 28నుండి అక్టోబర్ 2వరకు జూర?ండ్ రాష్టంలోని సిందేఘా జిల్లాలో జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు తెలంగాణ జట్టు కి నిర్వాహకుడిగా ఎంపిక చేసారు. ఈ విధంగా శివకుమార్ మాట్లాడుతూ.. తన కి సహకరించిన తాను పనిచేసే పాఠశాల యాజమాన్యానికి, తల్లితండ్రులకి ఖోఖో సంఘానికి కృతజ్ఞతలు తెలిపాడు.



# జోనల్ స్థాయి ఫుట్బాల్ పోటీలలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

## -కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులకు మొదటి బహుమతి



**అక్షర విజేత/నారాయణ పేట** ధన్వాడ కొండాపూర్ గిరిజన పాఠశాల విద్యార్థులకు, శుక్రవారం గద్వాల జిల్లా విద్యానికేతన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో గద్వాల్ జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన 68.వ జోగులాంబ జోన్ స్థాయి 17 సంవత్సరాల లోపు బాలుర అంతర్ జిల్లా ఫుట్బాల్ టోర్నమెంట్లో నారాయణపేట జిల్లా బాలుర జట్టు తరపున పాల్గొని మంచి ప్రతిభ కనబరిచిన స్థానిక కొండాపూర్ గిరిజన గురుకుల ఫుట్బాల్ క్రీడాకారులకు మొదటి బహుమతి గెలుపొందారని ఫిజికల్ డైరెక్టర్ కోచ్ రామ్మోహన్ గౌడ్ తెలిపారు ఈ విజయం పట్ల ప్రిన్సిపల్ రాజారాం జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్య దర్శి నరసింహులు వాయిస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ సాంబయ్య నాయక్ సుగుణాకర్ ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలు వ్యక్తం చేశారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన కొరకు మనమంతా కృషి చేయాలి..

## - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన కొరకు మనమంతా కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని ఐడిఓసి హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం కుల సంఘాల నాయకులతో కలిసి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 1952లో తొలిసారిగా ఎమ్మెల్యే గా ఎన్నికై సుమారు ఐదు సార్లు శాసనసభ్యులుగా, మంత్రిగా ఉండి తెలంగాణ ప్రజల మనోభాలకు అనుగుణంగా ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను, సిద్ధాంతాల కొరకు మనందరం కృషి చేయాలని అన్నారు. ఆ మహనీయుని జయంతిని అధికారికంగా నిర్వహించుటకు ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజిని ఆదర్శంగా తీసుకుని ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో సైంటిస్టులు, కలెక్టర్లు, ఎస్పీలు ఉపాధ్యాయులు, సాఫ్ట్ వేర్ ఇంజనీరులు, ప్రజాసేవకులుగాను, లాయర్లు కావాలని ఆకాంక్షించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఏ పట్టుదలతో పోరాడారో ఆయన ఆశయాలు సాధనకు పట్టుదలతో మీ తల్లిదండ్రులు మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయక కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు. ఈ నియోజకవర్గ ప్రజలు నాకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారని, ఈ నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష మేరకు రానున్న సంవత్సరాలలో నిరంతరాయంగా పనిచేసి నియోజకవర్గ నియోజకవర్గ ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పేదవాని కష్టాలను పరిష్కరించేందుకు మీ సేవకునిగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. అవినీతికి, అక్రమాలకు, గుండాయిజానికి తావు లేకుండా నియోజకవర్గ ప్రజలను కాపాడే విధంగా మీరు ఇచ్చిన గౌరవాన్ని పెంచుకునే విధంగా కొండా లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకొని విధులు నిర్వహిస్తానని పేర్కొన్నారు.



# యువతరానికి మార్గదర్శి కొండ లక్ష్మణ్ బాబూజీ.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో శుక్రవారం కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు వజ్రాల రమేష్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపూజీ తెలంగాణ రాష్ట్రా సాధనలో చేసిన కృషి ఎనలేని దాని స్మరించుకున్నారు ఆయన ఆశ సాధనకు యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో శంకర్ సిరిగిరి మన్యం తదితరులు పాల్గొన్నారు

# క్రీడల్లో ప్రతిభ కనబర్చిన గున్ముక్ల విద్యార్థులు



**అక్షర విజేత నారాయణపేట/ ధన్వాడ** ధన్వాడ మండల పరిధిలోని గున్ముక్ల గ్రామ విద్యార్థులు, మండల స్థాయి అండర్ -14, అండర్ -17 వాలీ బాల్ బాలుర విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గున్ముక్ల గ్రామానికి చెందిన విద్యార్థులు రెండవ బహుమతి సాధించారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు జ్యోతిప్రకాష్ రెడ్డి,పీ ఈ టి ఆంజనేయులు, నారాయణ, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.. విద్యార్థులు ఇంకా ఉన్నత స్థాయిలో రాణించాలని కొనియాడారు..

# వెంకటేశ్వర్లపల్లిలో బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే జీఎస్సార్ పరామర్శ..



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన చిగురుమామిడి రాజయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో చనిపోగా, (శుక్రవారం)వారి దినకర్మ కార్యక్రమం గ్రామంలోని వారి స్వగృహంలో జరిగాయి. కాగా, ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. రాజయ్య చిత్రపటం వద్ద ఎమ్మెల్యే జీఎస్సార్ పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి అండగా ఉంటానని, అధైర్య పడొద్దని అన్నారు. ఎమ్మెల్యే వెంట గ్రామ కమిటీ అధ్యక్షుడితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గీతం యూనివర్సిటీలో విద్యార్థి ఆత్మహత్య

## - సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థి వర్ష మృతి

**అక్షర విజేత పటాన్చెరువు** సంగారెడ్డి జిల్లా రుద్రారం గీతం యూనివర్సిటీలో సిఎస్సి కంప్యూటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నా వర్షా 19 సంవత్సరాల విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం మధ్యాహ్నం వెలుగు చూసింది. తోటి విద్యార్థులు యాజమాన్యానికి ఫిర్యాదు చేయడంతో చికిత్స నిమిత్తం పటాన్చెరు ధ్రువ ఆసుపత్రికి తీసుకువెళ్లగా విద్యార్థి మార్గమధ్యలోని చనిపోయినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. అనంతరం స్థానిక పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోస్టార్టంకి,

సిఐ ప్రవీణ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ సుమారు రెండున్నర గంటల సేపు ఫ్యాన్ కు వేలాడుతూ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మీడియా సమావేశంలో పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్న పటాన్చెరువు పోలీసులు.



## పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శిక్షణ




**అక్షర విజేత పీట్లం.** పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మరియు శుక్రవారం రెండు రోజులపాటు మండలకేంద్రంలోని బ్లూ బెల్స్ పాఠశాలలో కౌమార దశలో విద్యార్థులకు ఎదురయ్యే సవాళ్ళను ఏవిధంగా ఎదుర్కోవాలి, ఒత్తిడిలో కూడిన పరిస్థితులను ఆదిగమించడానికి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, అలాగే భావొద్వేగాలను గుర్తించడం మరియు నియంత్రించడం ద్వారా ప్రమాదకర ప్రవర్తనలకు విద్యార్థుల ప్రతిఘటనను బలోపేతం చేయడం, స్వీయ అవగాహన మరియు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా విద్యార్థులను తీర్చిడిద్దడం వంటి అంశాల మీద శిక్షకురాలు డాక్టర్ లక్ష్మి మూర్తి గారు పిట్లం, నిజాంసాగర్, పెద్ద కొడపగల్, మొహమ్మద్ నగర్ మండలాలకు చెందిన 36 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమం లో జిల్లా కొ ఆర్డినేటర్ నారాయణ, డిస్ట్రిక్ట్ గవర్నర్ అమర్నాథ్ రావ్, మండల విద్యధికారి దేవీసింగ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కాశిరెడ్డి, జోన్ చైర్మన్ కిషన్, కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి బాలు, సభ్యులు బెజగం శేఖర్ పాల్గొన్నారు ??

## గండ్ర ఆత్మీయ పరామర్శ.....



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** గోరికొత్తపల్లి మండలం,నిజాంపల్లి గ్రామ వాస్తవ్యులు సీనియర్ నాయకులు మైధం రాంబాబు సోదరుడి కుమార్తె కీ.శే.సింగతి సాయి ప్రియ మరణించగా వారి చిత్ర పట్టం వద్ద నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

అదే విధంగా ఇదే గ్రామానికి చెందిన కీ.శే.ఎంబాడి శ్రావణ్ కుమార్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షుడు చింతం కిరణ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కానుగంటి శ్రీను,ధనుంజయ్, యూత్ నాయకులు సుమన్,నవీన్ మరియు నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల బాలుర మండల లెవెల్ టోర్నమెంట్ సెలక్షన్స్..




**అక్షర విజేత/మరికల్** పేట జిల్లా మరికల్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల యందు శనివారం తేదీ,28-సెప్టెంబర్ - 2024, 14/17 , బాలుర మరియు బాలికల, మండల్ లెవెల్ టోర్నమెంట్ (కం) సెలక్షన్స్ ప్రారంభం కాబోతున్నది.ఈ యొక్క టోర్నమెంట్లో ,కోకో, వాలీబాల్, కబడ్డీ విభాగాల్లో పోటీలు ఉంటాయని జడ్పిహెచ్ఎస్ బాలుర ప్రధానోపాధ్యాయురాలు జి హెచ్ ఎం, కే.నాగరత్నమ్మ ఒక ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది, ఈ పోటీలో పాల్గొనే వారికి శరతులు వర్తిస్థాయిని తెలియపరిచారు.

## దేవరకొండ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికల నామినేషన్లు



**అక్షరవిజేత, దేవరకొండ** దేవరకొండ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రెండు నామినేషన్లు స్వీకరించబడ్డాయి అధ్యక్షులుగా కానుగుల ఆంజనేయులు కార్య దర్శిగా పులిజాల భాస్కర్ కోశాది . కారిగా దాచేపల్లి ఆంజనేయులు రెండవ ప్యానల్ అధ్యక్షులుగా ముంతా మల్లేష్ కార్యదర్శులు హరిబాబు కోశాధికారిగా శివ సుకుమార్ సుకుర్నిటీ ఈనెల 29 30 వ తేదీన విత్ డ్రా ప్రచారం ఒకటవ తేదీ న వైష్ణవి ఫంక్షన్ హాల్ నందు ఎలక్షన్ నిర్వహించబడును తదనంతరం ప్రమాణ స్వీకారం నిర్వహించబడును ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు ఎన్నికల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణ కు వ్యతిరేకంగా ఉద్యమించాలి

### -మాల మహానాడు జాతీయ అధ్యక్షులు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ జి చెన్నయ్య



**అక్షర విజేత:అచ్చంపేట** మాలలు అంత ఐక్యమతంతో ఉండి ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా ఉద్యమం ఉధృతం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు,ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్,జీ చెన్నయ్య పిలుపు నిచ్చారు.శుక్రవారం నాడు అచ్చంపేట ఆర్ బీ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ. బీజేపీ ప్రభుత్వం దళితుల ను విభజించి పాలించే కుట్రలో భాగమే సుప్రీం కోర్టు తీర్పు అనీ అన్నరు.సుప్రీం కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఉద్యమం తో పాటు న్యాయ పోరాటం చేస్తామని అన్నారు.కమీషన్ ఏర్పాటు చేసి.కులగణం చేయాలి, సిట్టింగ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేయాలి అని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ నీ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.జీ చెన్నయ్య వెంట రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో కన్వీనర్లు బూర్గుల వేంకటేశ్వర్లు,గోపోస్ రమేష్, రాష్ట్ర మాలమహా నాడు కార్యదర్శి మద్దెల దివాకర్, కుంద మల్లికార్జున్,మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కల్ముల ఆంజనేయులు,, స్వామీ, మౌలరం శ్రీనివాస్ ,తైలి బాలస్వామి, కిన్నెర పాండు,తైలి శ్రీధర్,వేద వ్యస వెంకటేష్,శేఖర్,జీ అంజి,అరుణ్,కృష్ణ,వెంకట్ నారయణ,రవి,చక్రపని తదితరులు పాల్గొన్నారు.

# 500 రూపాయలు కాదు మహిళలకు 2500 ఇవ్వండి

### -డీకే మాదిగ బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డిమాండ్



**అక్షర విజేత / కొల్లాపూర్** రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆడబిడ్డలకు బతుకమ్మ చీరల బదులు 500 రూపాయలు ఇస్తాను అనడం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన బతుకమ్మ పండుగను హేళన చేసినట్లు అవుతుందని, బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డీకే మాదిగ తీవ్రంగా ఖండించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాల పేరు మారుస్తూ బతుకమ్మ పండుగను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకొనే తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ సందర్భంగా చీరలకు బదులు 500 రూపాయలు ఇస్తాను అని చెప్పడంలోనే అతనికి గత ప్రభుత్వం మీద ఎంత కక్ష సాధింపు ఉందో తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డలు అర్థం చేసుకోవాలని 500 రూపాయలు ఇవ్వడం కాదు తమరు మహాలక్ష్మి పథకం కింద ప్రవేశపెట్టిన 18 సంవత్సరాల నిండిన ప్రతి ఆడబిడ్డకు 2500 రూపీస్ ఇచ్చి తీరాలని డీకే మాదిగ డిమాండ్ చేశారు. చిట్టచివరికి బతుకమ్మ పేరుతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకునే పండుగను ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చీరలకు బదులు 500 రూ,ఇస్తానని చెప్పడం సిగ్గుమాలిన చర్యగా భావిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడారు,మీ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే మీరు ఎలక్షన్ టైం లో చెప్పినట్లు మహాలక్ష్మి పథకం కింద ప్రతి ఆడబిడ్డకు 2500 రూపాయలు ఇచ్చి మీ కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధి కాపాడుకోవాలని,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇల్లంతకుంట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**అక్షర విజేత, మానకొండూరు:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతగిరి, సిరికొండ ఇల్లంతకుంట గ్రామాల్లో మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పర్యటించారు. అనంతగిరి గ్రామంలో ఆర్&ఆర్ ప్యాకేజీ లో గ్రామంలో ఏర్పాటు చేయాల్సిన మౌలిక వసతులు ఇంకా పెండింగ్లో ఉన్నాయని గ్రామస్తులు ఎమ్మెల్యే మరియు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పనులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. అంతగిరి గ్రామంలోని పోచమ్మ దేవాలయం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అనంతగిరి రిజర్వాయర్ ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని ఈకో టూరిజం కింద అభివృద్ధి చేయడానికి పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నిధులు మంజూరు చేయడానికి ప్రతిపాదనలు తయారు చేయించి పంపించాలని కలెక్టర్ ను కోరారు. సిరికొండ గ్రామంలో రంగనాయక సాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వల్ల నష్టపోతున్న పట్టా భూములను మరియు పెద్దలింగాపూర్ చెరువు వాటర్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎస్సీ కాలనీ సందర్శించి త్వరలో వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఇల్లంతకుంట గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం పరిశీలించారు. విద్యార్థులకు మిగిలిపోయిన హాస్టల్ గదులను పూర్తి చేయడానికి కలెక్టర్ నిధుల ద్వారా నిధులు మంజూరు చేశారు. అనంతరం ఇల్లంతకుంట గ్రామంలోని ఇందిరమ్మ కాలనీ సందర్శించి కాలనీవాసులు ఎదుర్కొంటున్న వాళ్లు సమస్యలను పరిశీలించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎమ్మార్వో ఎంపీడీవో, ఎంపీవో పంచాయతీరాజ్ ఏఈ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ విషయంలో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు



**అక్షర విజేత సిద్దిపేట** శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, జిల్లాలోని వివిధ బ్యాంకు అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకంలో కొన్ని బ్యాంకులు అధార్ లో తప్పల సవరణ ఇతర కారణాలతో జాప్యం చేస్తున్నందున అసహనం వ్యక్తం చేశారు. బ్యాంకు అధికారుల పనితీరు మార్చుకోకుంటే వారిని ఎస్ ఎల్ బి సి కంప్లైంట్ చేస్తానని హెచ్చరించారు.

పిఎంఎఫ్ఎంఈ, పిఎంఈజిపి, ఎస్ఎచ్ జి లింకెజిలను త్వరితగతిన పూర్తి చేయాలి. ఇప్పటి వరకు ఈ సంవత్సరం లో ఎస్ ఎచ్ జి లో 894 కోట్లకు గాను 750 కోట్లు పూర్తి మిగతా టార్గెట్ కూడా వేగంగా పూర్తి చెయ్యాలని సూచించారు. పిఎం- స్వానిది, పిఎం- విశ్వకర్మ ప్రక్రియ సైతం వేగంగా పూర్తి చెయ్యాలి. ఈ సంవత్సరం చంద్లాపూర్ గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలందిస్తున్నట్లు అలాగే తునికి కలస గ్రామంలో కొత్త బ్రాంచ్ ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం లక్పత్ దీది పథకం ద్వారా ప్రతి ఎస్ హెచ్ జి గ్రూప్లో ఒకరికి 1-5లక్షల రూపాయల ఎటువంటి సెక్యూరిటీ లేకుండా లోన్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అగ్రికల్చర్ ఇన్ఫ్రా పండ్ లో రాష్ట్రంలోనే జిల్లా రెండవ స్థానంలో నిలిచినందుకు గాను నాబార్డు వారు అందించిన మెమెంటో ను కలెక్టర్ చేతులమీదుగా ఎల్డిఎం కి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎల్డిఎం హరిబాబు, ఆర్బిఐ ఐడిఓ తాన్య, యుబిఐ ఆర్ఎచ్ వికాస్, ఎపిజివిబి ఆర్ఎం ఉదయ్ కిరణ్, డిసిసిబి డిజిఎం విశ్వేశ్వర్, టిజిబి ఆర్ఎం బాలనాగు, ఆర్సెట్టి డైరెక్టర్ రాజలింగం, నాబార్డు డిడిఎం నికిల్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం



**అక్షర విజేత సిద్దిపేట** వానాకాలం ధాన్యం కొనుగోలు 2024-25 పై జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి శుక్రవారం ఐడిఒసి లోని సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నవంబర్ 2024 నుండి జనవరి 2025 నాటికి నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పంటరానుందని అందుకు అనుగుణంగా 417 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు ఎక్కడ ఎటువంటి సమస్యలకు తావులేకుండా ముందుగానే ప్రణాళిక ప్రకారం పనులు చేపట్టాలన్నారు.

ప్రభుత్వం ధాన్యం గ్రేడ్- ఎ రకం ప్రతి క్వింటాలుకు 2320 రూపాయలు మరియు ఇతర సాధారణ రకాలు ప్రతి క్వింటాలుకు 2300 రూపాయలు నిర్ణయించిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు, మాయిశ్చర్ మిషన్ లు, గన్ని సంచుల కొరత లేకుండా ముందుగానే సమకూర్చుకోవడం తో పాటు అవసరం మేర అదనంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రాధాన్యత క్రమంలో కొనుగోలు కేంద్రాలను గుర్తించి ఆటోమెటిక్ డ్రయ్యర్ మిషన్ లను తెప్పించడానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

జిల్లాలో 3641 మిల్లింగ్ కెపాసిటీ గల 148 రైస్ మిల్లులు ఉండగా వాటికి కేంద్రాల నుండి ధాన్యాన్ని తరలించడంలో ట్రాన్స్ పోర్ట్ సమస్యలు తలెత్తకుండా ముందుగానే చూసుకోవాలన్నారు. 2023-24 సీఎంఆర్ పై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, సివిల్ సప్లై అధికారి తనూజ, డియం సివిల్ సప్లై అధికారి ప్రవీణ్, పిడి మెప్మా హన్మంత్ రెడ్డి, రవాణాశాఖ అధికారి శంకర్ నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సద్దల (చౌదరి) చెరువు ప్రాంతం లో నిర్వహిస్తున్న సర్వే అపాలని ధర్నా



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** చౌదరి చెరువు పరిసర ప్రాంతం లో నివసిస్తున్న వారి గృహల ప్రాంతం లో హడ్రా పేరుతొ అధికారులు నిర్వహిస్తున్న సర్వే ను వెంటనే ఉపసంహారించుకోవాలని డిమాండ్ చేస్తూ 30,42,43 వార్డ్ ప్రజలు శుక్రవారం కలెక్టర్ ఆఫీస్ ముందు బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పలస మహాలక్ష్మిమల్సూర్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు గత యాభై సంవత్సరాల నుండి ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు తీసుకోని గృహాలు నిర్మించుకున్నామని అలాంటి ప్రాంతం లో ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ భూములు అంటూ రెవిన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అదికారులు సర్వే చేయడం సరికాదన్నారు. అధికారుల సర్వే తో ప్రజలు భయబ్రాంతులకు గురై తీవ్ర మనోవేదన కూ గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం తీసుకుంటే సుమారు 2000 కుటుంబాలు వీధినా పడుతాయిన్నారు.అధికారులు నిర్వహించే సర్వే ను వెంటనే నిలిపివేసి ఆందోళనకూ గురవుతున్న వారిలో మనోధర్యము నింపాలని కోరారు. 2022 సంవత్సరంలో పాత మాస్టర్ ప్లాన్ ని సవరిస్తూ కౌన్సిల్ తీర్మానం చేసి కొత్త మాస్టర్ ప్లాన్ ని రూపొందించడం జరిగింది. ఇట్టి కాపీని గవర్నమెంట్ కి పంపడం జరిగింది. 30 వార్డు కౌన్సిలర్ , బిజెపి ఫ్లోర్ లీడర్ పలస మహాలక్ష్మి, జిల్లా అధికార ప్రతినిధి పల్స మల్సూర్ గౌడ్, అంగిరేకుల నాగార్జున, చెంచల నరేష్, బత్తుల రమేష్, బత్తుల బాబు, సట్టు శంకర్, గిరగాని లింగయ్య, మీర్ అక్బర్ తో పాటు వందలాది మంది ప్రజలు పాల్గొన్నారు.ధర్నా అనంతరం కలెక్టర్ కార్యలయంలో వినతి పత్రం అందజేశారు

# ఉద్యమాల కొండా లక్ష్మణ్ బాపూజీ

**-పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు**

**-హాజరైన ఎమ్మెల్యే శంకర్,మాజీ ఎమ్మెల్యే,బిజెపి నేత అందే బాబయ్య.**

**- పద్మశాలి సంఘం సోదరుల నివాళి, చేనేత టవల్స్ తో సత్కారం**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** స్వాతంత్ర్య సమరయోధుడు,తెలంగాణ ఉద్యమకారుడు,బలహీనవర్గాల సంక్షేమం కోసం పాటుపడిన యోధుడు,ఉద్యమాల కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ఎమ్మెల్యే శంకర్,మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు,బిజెపి నేత అందే బాబయ్య హాజరయ్యారు.మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి స్థానిక పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు జరిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. పద్మశాలి సంఘం నేతల ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.నేటి సమాజంలో సంకుచిత మనస్తత్వాలు,స్వార్ధాలు పెరిగిపోయాయని అన్నారు.ఆనాడు ఎంతో త్యాగనిరతితో పోరాటాలు చేసి నేడు ప్రజానీకానికి స్వేచ్ఛ లభించేలా చేసిన మహనీయుల వల్లనే ప్రశాంతంగా జీవిస్తున్నామని శంకర్ అన్నారు.రాజకీయాలు నేటి పరిస్థితుల్లో భ్రష్టు పట్టిపోయాయని, పాలకులు కూడా స్వార్థంతో ఆలోచించకుండా త్యాగ నిరతితో వ్యవహరిస్తే సమాజం బాగుపడుతుందని అన్నారు. సమాజానికి మంచి చేయకపోయినా పర్వాలేదు కానీ చెడు మాత్రం చేయొద్దని జయంతి వేడుకల్లో పిలుపునిచ్చారు.

### పద్మావతి అమ్మవారి ఆడపడుచులు పద్మశాలీలు
### - మాజీ ఎమ్మెల్యే బక్కని

పద్మశాలీలు శ్రీ పద్మావతి అమ్మవారి ఆడపడుచులేనని అందుకే వారిని పద్మశాలీలుగా అభివర్ణిస్తామని స్థానిక మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు తెలిపారు. ఈ అంశాలను తిరుమల తిరుపతి దేవస్థానంలో కొన్ని గ్రంథాల్లో తను చదివినట్లు గుర్తు చేశారు. ఎంతో గొప్ప జాతిలో పుట్టిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఆయన చేసిన సేవ త్యాగాలే నేడు దేశానికి రాష్ట్రానికి ఆదర్శమైందని అన్నారు. ఇలాంటి మహనీయులను స్మరించడం ఎంతైనా సముచితమే అని అన్నారు.

### ఆర్థిక రాజకీయ రంగంలో రాణించాలి - అందె బాబాయ్య

పద్మశాలీలు రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎంతో రాణించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య ఆకాంక్షించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయనకు నివాళి అర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. పద్మశాలీల తో చేనేత వస్త్ర రంగం ఎంతో సమాజానికి ఉపయోగపడుతుందని అన్నారు.

### "చేనేత టవల్స్"తో ప్రముఖులకు సన్మానం

షాద్ నగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో హాజరైన ప్రముఖులకు ప్రత్యేకంగా పద్మశాలీలు చేనేత టవల్స్ తో సత్కరించారు.

కోట జనార్దన్ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఒగ్గు కిషోర్, ప్రధాన కార్యదర్శి చెన్నా బాలరాజ్, బాస రాజేందర్, నరేందర్, దాస రామెష్, ఎర్వ రమేష్, బుచ్చాయా, యాదగిరి, చెరుకు రాములు, మురళి, శ్రీనివాస్, నర్సిములు, ఆంజనేయులు వెంకుల్, ఇప్పలపల్లి లక్ష్మి, వరలక్ష్మి, కీర్తన, రుద్ర శారద, రమ్య, మేక అరుణ తదితరులు చేనేత వస్త్రాలతో ప్రముఖులను సత్కరించారు. కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, బాలరాజు గౌడ్, కొంకల్ల చెన్నయ్య, దంగు శ్రీనివాస్ యాదవ్,అగ్గనూర్ బస్వం అప్పా, హరినాథ్ రెడ్డి,కొమ్ము కృష్ణ, జాంగారి రవి, ముభారక్ ఖాన్, దాకం మనీష్ కుమార్, బాలు నాయక్, శ్రీనివాస్ యాదవ్ , బచ్చలి నరేష్, లింగారెడ్డి గూడ అశోక్, పద్మశాలి సంఘం నేతలు జనార్దన్, వగ్గు కిషోర్, అదెట్ల రాజు తదితరులు పాల్గొన్నారు..

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..



**అక్షర విజేత జయశంకర్ భూపాల పల్లి ప్రతినిది:** భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. భూపాలపల్లి పట్టణంలోని 5, 6 వార్డులైన కృష్ణకాలనీ, యాదవకాలనీ లల్లో TUFIDC నిధులతో ఫేజ్ - 5 కింద రూ.55 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కొరకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీ తో పాటు, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. సదరు గుత్తేదారు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాలలో ఎమ్మెల్యే వెంట పలువురు అధికారులు, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు,......

# విద్యార్థులను మోసం చేస్తున్న చైతన్య, నారాయణ విద్యాసంస్థలు



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** స్కాలర్షిప్ టెస్ట్ లంటూ విద్యార్థులని వారి తల్లిదండ్రులను చైతన్య, నారాయణ విద్యాసంస్థలు మోసం చేస్తున్నాయని ఏఐఎస్ఏ తెలంగాణ రాష్ట్ర నాయకులు అల్లి సాగర్ ఆరోపించారు. బెల్లంపల్లిలో మాట్లాడుతూ చైతన్య ,నారాయణ విద్యాసంస్థలు ప్రతి సంవత్సరం స్కోర్, టాలెంట్ స్కాలర్షిప్నంటు వేల సంఖ్యలో విద్యార్థులతో రిజిస్ట్రేషన్లు ఫీజుల రూపంలో లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ విద్యార్థులను మోసం చేస్తూన్నాయని అన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు స్కాలర్షిప్ల ఇస్తామంటూ విద్యార్థుల తల్లిదండ్రులకి ఆశ చూపి బోల్తా కొట్టిస్తున్నారన్నారు. ఇప్పటివరకు ఎంతమంది విద్యార్థులకు ఈ టెస్టుల ద్వారా స్కాలర్షిప్ ఇవ్వడం జరిగిందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిభ చూపిన విద్యార్థుల డేటా సేకరించి తమ విద్యాసంస్థలలో అడ్మిషన్లు తీసుకొని ఎంతో కొంత ఫీజు రాయితీ ఇచ్చి మోసం చేస్తున్నా చైతన్య, నారాయణ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# మచ్చలేని నాయకుడుగా వల్లూరు వెంకటరెడ్డి



**అక్షర విజేత మరిపెడ/చిన్న గూడూరు:-** చిన్న గూడూర్ మండలం జయారం గ్రామంలో గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందిన చిన్న గూడూరు మాజీ ఎంపీపీ భర్త, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లూరి వెంకటరెడ్డి వారి నివాసానికి చేరుకున్న బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మాజీ మంత్రి ఎమ్మెల్యే రెడ్యానాయక్, మానుకోట ఎంపీ మాలోత్ కవిత మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు కలిసి వారి భౌతిక కాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే మనసులో మాట ఒక వేగుచుక్క నేల రాలిందని దశాబ్ద కాలంగా మాజీ ఎమ్మెల్యే అండదండలుగా ఉన్న వ్యక్తి తనను నమ్ముకున్నా వాళ్ళ కోసం ఎంతకైనా తెగించి పోరాడే వ్యక్తి.. చిన్నగూడూరు మండలంలో మచ్చలేని నాయకుడుగా ఎదిగిన వ్యక్తత్వంగా నాకు గత పది సంవత్సరాల నుంచి రాజకీయంగా ఎన్నో ఓనమాలు నేర్పిన వ్యక్తి ఇలాంటి మంచి మనసున్న వ్యక్తి మళ్ళీ దొరకడం చాలా కష్టమని జయారం ముద్దుబిడ్డ టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ వల్లూరి పద్మ భర్త కీర్తి శేషులు మాజీ సర్పంచి వల్లూరు వెంకటరెడ్డి ఆత్మకు శాంతి కూర్చాలని భగవంతుని కోరారు.భారీగా వివిధ మండలాల నుంచి టిఆర్ఎస్ ఎంపీపీలు, జడ్పిటిసిలు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

# కానిస్టేబుల్ విజేందర్ మృతి

**-నివాళులు అర్పించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ (ఐపీఎస్)**



అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధిః మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పోలీస్ స్టేషన్ లొ విధులు నిర్వహిస్తున్న విజేందర్ అర్ధరాత్రి మామునూరు దగ్గర రోడ్డు ప్రమాదంలో మరణించాగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ (ఐపీఎస్) మృతుడి స్వగ్రామం వరంగల్ జిల్లా చింతనెక్కొండ లొ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# హైదరాబాద్ కు బయల్దేరిన నిర్మల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారులు



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి. దశబ్ద కాలం పాటు తెలంగాణ ఉద్యమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ,తెలంగాణ తొలి దశ,మలి దశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల యొక్క ఆత్మీయ సమ్మేళనాని బైంసా, నిర్మల్ జిల్లానుండి ఉద్యమకారులు వెల్లారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గల అనుభవాలను చర్చించుకోవడానికి, అదే విధంగా తెలంగాణ కోసం ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల కుటుంబాలకు అండగా భరోసా ఇవ్వడానికి, తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాల గురించి డిమాండ్ చేయడానికి, సంక్షేమ బోర్డు ఏర్పాటుకుమరియు తెలంగాణ స్వాతంత్ర సమరవేధులుగా గుర్తింపు ఇవ్వాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గాను ఈరోజు ఉదయం నిర్మల్ జిల్లా ఉద్యమకారుల ఫోరమ్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు. డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్. ఉద్యమ రచయిత జాదవ్ పుండలికిరావు. ముధోల్ నియోజకవర్గ టి.ఎన్. జి. ఓ. మాజీ అధ్యక్షులు.. నాగరావు.రాంచందర్ రావు.తెలంగాణ నిరుద్యోగ జేఏసీ అధ్యక్షులు కొత్తూరు శంకర్. ఉద్యమకారుల ఫోరమ్ కుభీర్ మండల అధ్యక్షులు పుప్పాల తెలంగాణ పిరాజి. ఉద్యమకారులు గడ్డం మహేందర్ గౌడ్ సోనారి,వడ్నప్ దత్తాత్రి. ఎన్. జి. ఓ.,ముధోల్ మండలం విట్టోలి కి చెందిన పొట్టలోళ్ల రాములుసాయినాథ్ .పండరిచిన్నగంగాధర్ నారాయణగంగారాం బయలుదేరారు.

# విద్యాశాఖ నిబంధనలకు పాతర-విద్యాశాఖ అధికారి డబ్బుల జాతర

**-ప్రభుత్వ బడులను గాలికి వదిలేసిన వైనం**

**-మాజీ కుబీర్ మండల విద్యాధికారి వైఖరితో చదువులకు దూరమైన పేద విద్యార్థులు.**



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి. రాష్ట్రంలో కొలువుదీరిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి నూతన నిబంధనలు జారీ చేసి తీవ్రంగా ప్రయత్నిస్తుండగా పాఠశాలలను పర్యవేక్షిస్తూ, ప్రభుత్వ ఉపాధ్యాయుల పనితీరును గాడిలో పెట్టాల్సిన కుబీర్ మండల మాజీ విద్యాశాఖ అధికారి తన బాధ్యతలను గాలికి వదిలేసి డబ్బుల వసూళ్ల జాతర మొదలు పెట్టడంతో కొందరు ఉపాధ్యాయులకు తాము ఆడిందే ఆటగా మారింది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం 2018, జులై మాసంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు బదిలీలు జరిగాయి. ఆరు సంవత్సరాల సుదీర్ఘకాలం బదిలీల కోసం చకోర పక్షిలా ఎదురుచూసిన ఉపాధ్యాయుల పాలిట పన్నీటిజల్లులా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుత విద్యా సంవత్సరం 2024,జూన్ 29,30 తేదీలలో బదిలీలను చేపట్టింది. బదిలీ జరిగిన నూతన పాఠశాలలో జూలై 1న విధుల్లో చేరాలని సూచించింది. ఉపాధ్యాయులు పనిచేస్తున్న పాత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా 1-19 మంది విద్యార్థులు ఉంటే ఒక ఉపాధ్యాయుడు, 20-40 మంది విద్యార్థులు ఉన్నచోట ఇద్దరు ఉపాధ్యాయులు, 40 మందికి పైగా ఉన్నపక్షంలో ముగ్గురు ఉపాధ్యాయులు పని చేసి తీరాలని రాష్ట్ర విద్యాశాఖ నిబంధనలు జారీ చేసింది.నిబంధనలు కచ్చితంగా పాటించి తీరాలని ఆదేశించింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు ఉండి తీరాలని, అదనంగా ఉన్న ఉపాధ్యాయులను మాత్రమే విడుదల చేయాలని సూచించింది. ప్రభుత్వ నిబంధనలు బదిలీ అయిన ఉపాధ్యాయులకు షరాఘాతంగా తగిలాయి. ఉపాధ్యాయుల ఆత్రుతను గమనించిన మండల విద్యాశాఖ అధికారి తనని ఎవరు చూడ వచ్చారని భావించారో తనకేం అవుతుందో అని ఆలోచనలు ఉన్నారు.

# కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో పుడమి సంఘ నాయకుల ఎంపిక




అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి జిల్లాలో తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ వారు మరియు సీజీఆర్ సంస్థ వారు ఎంపిక చేసిన పాఠశాలల్లో స్కూల్ ఎర్త్ క్లబ్స్ - యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం లో భాగంగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ యానాల వెంకట్ రెడ్డివారి బృందం ఆధ్వర్యంలో 6వ తరగతి నుండి 9వ తరగతి పిల్లలను ఒక్కో తరగతికి ఇద్దరి చొప్పున లీడ్ ఎర్త్ లీడర్స్ (పుడమి నాయకులు)గా ఎన్నుకొని కమిటీలు వేయడం జరిగింది.ఈ కమిటీలు పర్యావరణ పరిరక్షణ లో భాగంగా పిల్లలు అందురు భాగస్వామ్యులు అయ్యారు. భావి తరాలకు ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత పిల్లల నుండి మొదలు పెడితే ఇంకా ప్రయోగాత్మకంగా ఉంటుంది. మనం మట్టి,గాలి, నీరు కు నిత్యం సంబంధం కలిగి ఉన్నాం. ఇవి లేకపోతే మానవుని మనుగడ లేదని మొక్కల రక్షణ, మొక్కలు పెంచే విధానం, ఔషద మొక్కల ఉపయోగం పై అవగాహణ కల్పించారు. ప్రతి పిల్లవానికి మొక్కలపై అవగాహన కలిగి ఉండి,ప్లాస్టిక్ నివారణ, మొక్కల రక్షణ, నీటిని నిల్వచేయడం వంటి పలు అంశాలపై పిల్లలకు అవగాహన కల్పించి పుడమి నాయకులను తయారు చేశారు ఇందులో భాగంగా లీడ్ ఎర్త్ లీడర్స్ లకు బ్యాడ్జ్ లను పెట్టి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమాన్ని టీ. జీ.ఎం.ఎస్ ఇమాంపేట, జడ్.పి.హెచ్.ఎస్ చివ్వెంల , జడ్.పి.హెచ్.ఎస్ అనాజిపురం, జడ్.పి.హెచ్.ఎస్ సూర్యాపేట, జడ్.పి.హెచ్.ఎస్ ఏపూరు, జడ్.పి.హెచ్.ఎస్ నామవరం, జడ్.పి.హెచ్.ఎస్ జలాల్ పురం పాఠశాలల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు,ఉపాధ్యాయుల బృందం, సిజీఆర్ బృందం నుండి అడ్మిన్ ఆఫీసర్ పుప్పాల అనుదీప్, ప్రోగ్రాం ఆఫీసర్ పాలడుగు నగేష్, జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకరయ్య,లీడ్ ఎర్త్ లీడర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలు భయాందోళనకు గురి కావొద్దు

**-హైడ్రాకు ఆక్రమణదారులు, బడా బాబులు భయపడాలి సామాన్య ప్రజలు కాదు**

**-ప్రజా ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను తొలగిస్తుంది కొత్త ఇబ్బందులు తీసుకురాదు**

**-హైడ్రా పట్ల ఎలాంటి భయాందోళనలు అవసరం లేదు ప్రజలు ధైర్యంగా ఉండాలి**

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల ఇబ్బందులు తొలగిస్తుంది తప్ప కొత్త ఇబ్బందులు తీసుకురాదని హైడ్రా పట్ల ప్రజలు ధైర్యంగా ఉండాలని వదంతులు నమ్మవద్దని లిజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో ఉన్న భూములను కాపాడి చెరువు విస్తీర్ణాన్ని పెంచేందుకు తీసుకువచ్చిన హైడ్రా బడా బాబులు, అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తుందన్నారు. హైదరాబాద్ తో పాటు ఇతర ప్రాంతాల్లో కూల్చి వేసిన భవనాలు అక్రమ కట్టడాలు అన్ని ఎఫ్టిఎల్, బఫర్ జోన్ల పరిధిలో ఉన్నవే అన్నారు. చెరువు భూములను ఆక్రమించుకొని నివాసాలు ఏర్పాటు చేసుకున్న అక్రమార్కులు భయపడాలి తప్ప సామాన్య ప్రజలకు హైడ్రా ఏలాంటి హాని తలపెట్టదన్నారు. కొందరు అక్రమార్కులు ప్రజలతో చేరి లేని పోనివి చెప్పి వారిని ఆందోళనకు గురి చేస్తున్నారని ప్రజలు వదంతులు నమ్మవద్దన్నారు.

పేద మధ్యతరగతి ప్రజలు అప్పులు చేసి బ్యాంకు రుణాలు తీసుకొని ప్లాట్లు కొనుగోలు చేసి కట్టుకున్న విషయం ప్రభుత్వానికి తెలుసని ప్రభుత్వం వారిని రోడ్డున పడేసే ప్రయత్నం ఎట్టి పరిస్థితుల్లో చేయదని అన్నారు.

# వయోవృద్ధుల సంరక్షణ చట్టాలు , సంక్షేమం తదితర అంశాలపై సమావేశం



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా, సంక్షేమ శాఖ, డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం వారు వయోవృద్ధుల సంరక్షణ చట్టాలు, అమలు, సంక్షేమం తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు వయోవృద్ధుల రక్షణకై అమలు పరుస్తున్న వివిధ చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. వయోవృద్ధుల పోషణ చట్టం-2007, నియమాళ చట్టం-2011, సవరణ చట్టం-2022 పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగమణి, ఎసిడిపిఓ నాగలక్ష్మి విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ సంఘ అద్యక్షులు ఎమ్.సి.లింగన్న, సెక్రెటరీ హన్మంతరెడ్డి ,పి.వికాస్, న్యాయవాదులు లింగాగౌడ్ ,రాజలింగం ,నరేందర్ ,మధుకర్ ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలి మాజీ సర్పంచ్ సోమిని శివశంకర ప్రసాద్



అక్షర విజేత అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో సర్పంచులకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన అశ్వారావుపేట మండలం వేదాంతపురం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సోమని శివశంకరప్రసాద్ మాట్లాడుతూ, మా వేదాంతపురం పంచాయతీ చిన్న పంచాయతీ అయినప్పటికీ రాబడి లేకపోయినా పంచాయతీ అభివృద్ధి కోసం ఎంతో కష్టపడి అప్పులు చేసి పనులు చేపించానని నాకు రావలసిన బిల్లులు ఇంకా పది లక్షల రూపాయలు ఉన్నాయని పనులు చేయకపోతే మీకు సోకజ్ నోటీసులు ఇస్తామని ఆనాటి అధికారులు మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేసి పనులు చేపించారని కానీ ఈరోజు వరకు మాకు రావాల్సిన బిల్లు ఇప్పటివరకు రాలేదని నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్ ఆర్ జి ఎస్ నిధులలో చేసిన ఏ ఒక్క రూపాయి కూడా మాకు రాలేదని మాకు వెంటనే ఆ నిధులు విడుదల చేయాలని.

మాకు రావలసిన పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంటు ఎన్నికల్లో ముందు సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఈరోజు వరకు ఒక్క రూపాయి కూడా మాజీ ప్రజాప్రతినిధులకు సర్పంచులకు గ్రామపంచాయతీలకు ఇవ్వడం లేదు గ్రామాలలో ఐదు సంవత్సరాలుగా సేవ చేసి అభివృద్ధి చేసి ఆర్థికంగా చిదిగిపోయిన మమ్మల్ని వేధింపులకు గురి చేయకుండా తక్షణమే ఈ ప్రభుత్వం పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి లేనిచో భవిష్యత్తులో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకోవడంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలను కూడా అడ్డుకుంటామని తెలియజేస్తున్నాము జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి కలెక్టర్కి వినతిపత్రం అందజేస్తాం ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి లేనిచో రాష్ట్రస్థాయిలో మాజీ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలోఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి యువతకు ఆదర్శం.

### -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి** తెలంగాణ పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి తరాలకు ఆదర్శం ప్రాయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపుజీ 109వ జయంతి సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల మెట్టుపల్లి పట్టణాలతోపాటు మల్లాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆచార్య లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన జువ్వాడి కృష్ణారావు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ కోసం తన సొంత హాస్టల్ త్యాగం చేసి 97 సంవత్సరాల వయసులో ఢిల్లీలో తెలంగాణ కోసం పోరాటం చేసిన మహాయోధుడు బాపూజీ అని కొనియాడారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ కోరుట్ల మెట్టుపల్లి మల్లాపూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం అంజిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కోరుట్ల మెట్టుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జెట్టి లింగం జిల్లా కిసాన్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ అల్లూరి మహేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు అంతడుపుల నర్సయ్య జమాల్ నల్ల రాజన్న మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం సత్యనారాయణ ఆడేపు మధు చింత రూపలత అశోక్ కోరుట్ల పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత కస్తూరి రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణు మరి సహదేవ్ షేక్ మహమ్మద్ చదలు సత్యనారాయణ పేట భాస్కర్ నేమురి భూమయ్య రాజోజీ సదానంద చారి గుంటుక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# మండల వ్యవసాయ అధికారికి వీడ్కోలు సమావేశం



**అక్షరవిజేత,చివ్వెంల:** మండలం వ్యవసాయ అధికారి ఆశాకుమారి కి రైతు వేదికలో నూతన వ్యవసాయ అధికారి దారవత్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు గత ఎనిమిది సంవత్సరాలుగా చివ్వెంలా మండలానికి వ్యవసాయ అధికారిగా బాధ్యత నిర్వహిస్తూ ప్రస్తుతం జిల్లా డిఓ ఆఫీస్ లో బదిలీ అయిన సందర్భంగా మండల పరిధిలోని వివిధ రైతు సంఘాల నాయకులు మరియు, ఉద్యోగస్తులు,ఏఈఓ ప్రియాంక, వెంకటరెడ్డి, సాయికుమార్, పవన్,సాహస్, శైలజ,ఎక్స్ ఎంపీటీసీ లచ్చి రామ్ నాయక్ , సైదా నాయక్,ఫెర్టిలైజర్ యజమానులు

ధరావత్ నాగులు, రవీందర్, బాలాజీ, లెనిన్, వినోద్, గోపిరెడ్డి, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు

# ఉత్తమ పర్యాటక గ్రామాలుగా నిర్మల్,సోమశిల.

**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి.** 2024 సంవత్సరానికి గాను కేంద్ర పర్యాటక శాఖ ఎనిమిది కేటగిరీలలో నిర్వహించిన పోటీలలో ఉత్తమ పర్యాటక గ్రామం "క్రాఫ్ట్" కేటగిరీలో నిర్మల్ జిల్లా నిర్మల్, "స్పిరిచ్యువల్ - వెల్నెస్ " కేటగిరీలో నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల గ్రామాలు ఎంపిక.

లి శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో "భారత ఉపరాష్ట్రపతి "జగ్దీప్ ధన్కడ్" ముఖ్య అతిధిగా జరిగిన అవార్డుల ప్రదానోత్సవం.

లి అవార్డులు అందుకున్న నిర్మల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,నిర్మల్ టాయ్స్,ఆర్ట్స్ సొసైటీ అధ్యక్షుడు ఎస్.పెంటయ్య.సోమశిల జిల్లా పర్యాటక శాఖ అధికారి టి.నర్సింహా. పౌర సంబంధాల అధికారి,తెలంగాణ సమాచార కేంద్రం, న్యూఢిల్లీ చే జారీ చేయబడినది.



# అందుబాటులో ఉంటూ రోగులకు వైద్యసేవలు అందించాలి : ఎమ్మెల్యే



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి.** ముథోల్ ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం ఎమ్మెల్యే రామారావు పటేల్ సందర్శించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడారు. మరియు ముథోల్ ఆసుపత్రి సూపర్డెంట్ అనిల్ కుమార్ జాదవ్. వారికి అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎల్లప్పుడూ వైద్యులు అందుబాటులో ఉండాలని తెలిపారు. రోగులకు వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆయన అన్నారు. డా. అనిల్ కుమార్, వైద్య సిబ్బంది, మండల నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

# ప్రణాళిక బద్దంగా అభివృద్ధి పనులు చేపడుతాం

### -గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి..

**అక్షరవిజేత శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి గ్రామంలో రూ.50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీ.సీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం రోజు డి.ఈ విశాలాక్షి ,కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కాలనీలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సూచన చేశారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీ.సీ రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులకు ఆదేశించారు. అనంతరం



గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గోపనపల్లి గ్రామం వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డీ.ఈ విశాలాక్షి,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు రాజు నాయక్, శేఖర్, రంగస్వామి,మురుగ,పల్లపు చంద్రమౌళి, నరసింహ ,చిన్న,విక్రమ్ స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# షాబాద్ మండలంలో జోరుగా బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమం పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



**అక్షర విజేత షాబాద్:** మండలంలోని రేగడి దోసర గ్రామంలో బిజెపి సభ్యత నమోదు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేస్ రత్నం పాల్గొన్నారు సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి సభ్యత నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని తెలిపారు కార్యకర్తలకు అండగా బిజెపి ఎప్పుడు నిలుస్తుందని చెప్పారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పీసరి సతీష్ రెడ్డి మహేందర్ శ్రీధర్ రెడ్డి రవీందర్ మహేష్ గ్రామస్తులు పాల్గొన్నారు

# వానల్ పాడ్ గ్రామంలో ఎల్లమ్మ ఆలయం పక్కన 150 ఏళ్ల క్రింద వెలసిన చింతచెట్టు కు

### -శ్రీ సింహ సహిత విజయ దుర్గ మాత వెలిసింది దర్శనానికి భక్తులు పోటెత్తారు

**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** బైంసా మండలంలోనీ వానల్ పాడ్ గ్రామంలో ఏడు రోజుల కిందట గ్రామ సమీపంలోని ఎల్లమ్మ ఆలయం పక్కన 150 ఏళ్ల క్రింద వెలసిన చింతచెట్టు కు ఈ గ్రామంలో ఇప్పటివరకు దుర్గాదేవిని ప్రతిష్టించలేదు ఈ సంవత్సరం ప్రతిష్టించేందుకు గ్రామ ఉత్సవ కమిటీ ముందుకు వచ్చి ఎలాగైనా ఈ సంవత్సరం దుర్గామాతను ప్రతిష్టిదామని గ్రామ పెద్దలతో నిర్ణయించుకున్నారు. కానీ అనుకోని సంఘటన ఈ ఉత్సవ కమిటీ లోని ఒక సభ్యునికి ఈ చెట్టు దగ్గరికి రాగానే ఒక రూపం అనేది కనిపించడం జరిగింది అతను వెళ్లి తోటి ఉత్సవ కమిటీ సభ్యులను గ్రామ పెద్దలను చెప్పి మరియు పంతుల్ని తీసుకెళ్లి చూయిస్తే అక్కడ శ్రీ సింహ సహిత విజయ దుర్గ



మాత వెలిచినట్టు పూజారి చెప్పడం జరిగింది అదేవిధంగా దుర్గామాత వెళ్తుందని తెలిసిన వెంబడే మారుమూల గ్రామాల నుండి గత ఏడు రోజులుగా భక్తులు మహిళలు పాదయాత్రగా వచ్చి దర్శించుకుంటున్నారు. ఈ దుర్గామాత ఆలయ సమీపంలో భక్తి భజనలు కీర్తనలతో ప్రతిరోజు ఉదయం సాయంత్రం హారతులతో పూజలు చేస్తూ ముడుపులు కడుతూ కోర్కెలు కోరుకుంటున్నారు. ఈ దుర్గామాత ఆలయానికి షెడ్డు కు సంబంధించి షెడ్డు కు అయ్యే ఖర్చును దాత సిద్దేశ్వర రైస్ మిల్ యజమాని మహేష్ అందజేస్తానన్నారు. మరియు శుక్రవారం అన్నదాత బైంసా పట్టణానికి చెందిన సట్లవారు మహేష్ అన్నదానం నిర్వహించారు దాదాపు ప్రతిరోజు ఐదు నుంచి ఆరు క్వింటాళ్ల బియ్యాన్ని అన్నదానంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వానలపాడ్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎల్లవేళలా పర్యవేక్షిస్తున్నారు.

# అంగన్వాడి ఆధ్వర్యంలో పిల్లలకు వైద్య పరీక్షలు డాక్టర్ విజయానంద్.

**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి.** అంగన్వాడి ల ఆధ్వర్యంలో శుక్రవారం 5 సంవత్సరాలలోపు పిల్లలకు నర్సాపూర్ (జి) మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నపిల్లల వైద్యులు విజయానంద్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ, పిల్లలు వయసుకు తగ్గ బరువు, ఎత్తు ఉండాలని సూచించారు. అందుకు పిల్లలకు పోషక పదార్థాలు అందించాలన్నారు. మరియు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు లక్ష్మి, విశారద, భారతి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి కార్యకర్తలు అందరూ హాజరు కావాలి జూపల్లి

**-మండల వ్యాప్తంగా కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలి అని తెలియజేసిన మండల నాయకులు జూపల్లి రమేష్**



అక్షర విజేత అశ్వారావుపేట అశ్వారావుపేట మండలనాయకులు జూపల్లి రమేష్ మాట్లాడుతూ, ముఖ్య కార్యకర్తల సమావేశం ఉదయం 10:30 నిమిషాలకు అశ్వారావుపేట లోని శ్రీసత్య సాయి కల్యాణ మండపంలో నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో జరుగుతుందని. ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు వారి వారి ప్రయోజనాల కోసం కార్యకర్తలను రెచ్చగొట్టి తప్పుదోవ పట్టిస్తున్నారని. వారి స్వార్థ రాజకీయం ముసుగులో పడి కార్యకర్తలు ఎవరు గొడవలు పడద్దని ఈ ముసుగు రాజకీయాలు మండల వ్యాప్తంగా ప్రజలు కార్యకర్తలు గమనిస్తున్నారు అని. అందరం ఐకమత్యంగాఅధిష్టానం నడిపించే బాటలో నడుద్దామని అన్నారు,

# విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టిన వెంకటాపురం పోలీసులు



అక్షర విజేత వెంకటాపురం(నూగురు ): ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని యాకన్న గూడెం గ్రామం వద్ద వెంకటాపురం సిఐ. బండారి కుమార్ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. మావోయిస్టు ల వారోత్సవాల సందర్భంగా వెంకటాపురం సర్కిల్ పరిధిలోని పేరూరు వాజేడు. వెంకటాపురం స్టేషన్ల పరిధిలో చతీష్ గడ్ రాష్ట్ర సరిహద్దుల్లో ఉండడంతో ములుగు జిల్లా అధికారుల ఆదేశాలతో అదనపు పోలీస్ బలగాలతో అడవి ప్రాంతంలో ప్రత్యేక దళాలు జల్లడపడుతున్నాయి. రాష్ట్ర సరిహద్దులో ఉన్న ప్రధాన రహదారి కావడంతో వచ్చిపోయే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి అనుమానిత వ్యక్తుల నుండి పూర్తి సమాచారం తెలుసుకొని పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సిఐ బండారి కుమార్. ఎస్సై కే తిరుపతిరావు , సివిల్ పోలీసులు మరియు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు

# పొందెం వీరయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



అక్షర విజేత భద్రాచలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వెంకటాపురం మండలం తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య మరియు మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ సమక్షంలో హైదరాబాదు లోని పొదెం వీరయ్య క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంకటాపురం మండలం ముఖ్య నాయకులు కే కిరణ్ కుమార్ వర్మ మంచన నరసింహారావు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ, పార్టీ పట్ల నిబద్ధత కలిగిన, నిష్కల్మషమైన వ్యక్తి పొదెం వీరయ్య సమక్షంలో మాజీ మంత్రిసంభాని చంద్రశేఖర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం చాలా సంతోషంగా ఉందని, భద్రాచలం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీవ్రంగా కృషి చేయడానికి వారి సిద్ధంగా ఉన్నట్టు, పెద్దఎత్తున వివిధ పార్టీ కార్యక్రమాలు మరియు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలియజేశారు.

# సూర్యాపేట స్వచ్ఛత ఈ సేవా 2024

**-ఎన్ ఎస్ ఎస్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు కార్యక్రమంలో**

**-జడ్పీహెచ్ హై స్కూల్లో ప్రిన్సిపల్ పద్మ**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి కార్యక్రమం ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్-ఎస్ విద్యార్థులు యూనిట్ 1 అండ్ 2 మున్సిపాలిటీ వారి సహకారంతో జడ్పీహెచ్ హై స్కూల్ నందు శ్రమదానం కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులు మానవహారంగా ఏర్పడి స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు పావనజ్యోతి శిరీష మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# సురేష్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన పిసిసి ప్రతినిధి సత్యం రావు..



అక్షర విజేత శేరిలింగంపల్లి మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు సురేష్ నాయక్ అకాల మరణం మరువకముందే వారి తల్లి పరమపదించడం చాలా భాదాకరం ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పిసిసి ప్రతినిధి సత్యం రావు , నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి కుటుంబాన్ని , సురేష్ నాయక్ సోదరుడు మాధాపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ నగేష్ నాయక్ లను పరామర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం రావు మాట్లాడుతూ వారి కుటుంబానికి జరిగిన నష్టం పూడ్చలేనిది అని తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం వారికి తోడుగా ఉంటుందని, తన సహకారం ఎల్లప్పుడూ వారి కుటుంబానికి ఉంటుందని తెలియచేసారు. పార్టీ పెద్దలతో మాట్లాడి తగిన న్యాయం జరిగేట్టు చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వారితో పాటు నియోజకవర్గ సీనియర్ నాయకులు కొండాపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ మహిపాల్ యాదవ్ , సోషల్ మీడియా కన్వీనర్ దుర్గం శ్రీహరి గౌడ్ , రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి జంగ భరత్ గాంధీ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిల్ రావు , నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నడిమింటి కృష్ణ, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజన్, అసిఫ్ పటేల్ , థౌసీఫ్ , దుర్గేష్ , ప్రభాకర్ , మైనార్టీ జిల్లా నాయకులు ఖాజా పాషా మహిళా కాంగ్రెస్ నాయకురాలు రమాదేవి , లక్ష్మి సోమరాజు , మనెమ్మ పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించారు.

# అటవీ శాఖ అధికారులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- ఆదివాసి నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నరసింహమూర్తి...**



అక్షర విజేత వెంకటాపురం.( నూగురు): వెంకటాపురం మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్ వద్ద ఆదివాసి నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని దామరవాయి అడవుల్లో విధులు నిర్వహిస్తున్న ఫారెస్ట్ అధికారులపైన గిరిజ నేతరుడు దాడి చేయడాని కొర్స.నరసింహమూర్తి. తీవ్రంగా ఖండించారు. ఆదివాసుల పైన అక్కడ అక్కడ నిత్య కృత్యం అవుతున్నా యనా రు. అర్ధరాత్రి భారీ యంత్రాలతో దట్టమైన అడవులను తొలగిస్తూ ఉండగా అడ్డు వచ్చిన సోలం శరత్ పైన విచక్షణ రహితంగా ఇనప రాడ్లతో దాడి చేసిన సూరజ్ రెడ్డి ని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో భూ కబ్జా దారుల చేత అత్యంత దారుణంగా దాడి చేయబడిన సోలం శరత్ కి మెరుగైన చికిత్స అందించాలని అన్నారు. అలాగే ఆదివాసి ఉద్యోగి అయిన శరత్ పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే కఠినంగా శిక్షించాలని అన్నారు. ప్రభుత్వ భూమిని అక్రమంగా భూ కబ్జా చేసిన సూరజ్ రెడ్డి పై రెవిన్యూ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలోని ఆదివాసులకు కనీస రక్షణ కరవైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివాసిల పై జరిగే వరస దాడులకు ప్రభుత్వ ఉదాసీనతే వైఖరి ప్రధాన కారణమనిఅన్నారు. ఇది ఆదివాసి సమాజం పైన జరిగిన దాడిగాఅభి వర్ణించారు. వలస నిరోధకచట్టానికి విరుద్ధంగా షెడ్యూల్ ప్రాంతంలోకి వచ్చి న వలస వాదులను తక్షణమే మైదాన ప్రాంతానికి తరలించాలని పేర్కొన్నారు. వలస వాదుల కారణంగా ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు విచ్ఛిన్నం అవుతున్నాయని గిరిజన ప్రాంత సంపద మొత్తం కొల్లగొడుతున్నారని ఆయన ఆవేదన వెళ్లబుచ్చారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ అభిలాష



భారతి శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత స్వాతంత్రం ఉద్యమం, నిజాం వ్యతిరేఖ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందినవారు కావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. వృద్ధాప్యంలో కూడా ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన గొప్ప ఉద్యమకారుడు అని అన్నారు. ఆయన ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలన్నారు. భవిష్యత్తు తరాలకు కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి గొప్ప వ్యక్తుల చరిత్రను అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇలాంటి మహనీయుల జయంతి, వర్ధంతులు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా, ఉద్యమకారుడిగా, రాజకీయవేత్తగా, సామాజికవేత్తగా కొండా లక్ష్మణ్ బాపూజీ తమ సేవలను అందించారని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, డీపీఓ శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, పరిశ్రమల శాఖ మేనేజర్ నరసింహారెడ్డి, కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రంగా కనిగిరి గుట్ట ప్రాంతాన్ని తీర్చిదిద్దుతాం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ,

**-బ్యాంబో క్లస్టర్ సందర్శన**



అక్షర విజేత చంద్రుగొండ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ విద్యార్థులతో చంద్రుగొండ మండలం బెండలపాడు అడవి ప్రాంతంలో ఉన్న పురాతన హస్తాల వీరన్న దేవాలయం ఉన్న కనిగిరి గుట్ట ప్రాంతాన్ని ఏడు కిలోమీటర్లు కాలినడకన వెళ్లి సందర్శించి ఆ ప్రాంతం యొక్క విశిష్టతను గ్రామ పెద్దల ద్వారా తెలుసుకొని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పురాతన దేవాలయం ఉన్న కనిగిరి గుట్ట ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ద్వారా 100 కోట్ల రూపాయలు తీసుకొని వచ్చి అభివృద్ధి చేస్తానని తెలియజేశారు అలాగే నియోజకవర్గంలోని పురాతన ఆలయాల పూర్వవైభవం కోసం ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నిధులు సమీకరించి అభివృద్ధి చేస్తానని తెలిపారు అదే గ్రామంలో బ్యాంబో క్లస్టర్ను సందర్శించి వెదురు కర్రతో తయారు చేసే వివిధ రకాల వస్తువులను పరిశీలించి హస్తకళల నైపుణ్యాన్ని మరింత మెరుగుపరిచి మరింత మందికి ఉపాధి అవకాశాలు కలిగేలా కృషి చేస్తానన్నారు అలాగే క్లస్టర్లో తయారు చేస్తున్న వస్తువులకు జియోగ్రాఫికల్ ఇండికేషన్ వచ్చే విధంగా సంబంధిత అధికారులను కలుస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి జిల్లా నాయకులు భోజ నాయక్ ఉప్పతల ఏడుకొండలు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బుర్ర సురేష్ సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షులు ఫజల్ బక్షి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు మరియు గ్రామ పెద్దలు వివిధ శాఖల అధికారులు పాల్గొనడం జరిగింది

# హైడ్రా, సుడ్రా పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయవద్దు ..ధర్మార్జున్



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి సూర్యాపేట సద్దలచెరువు తూర్పు, దక్షిణ భాగమంతా ట్యాంక్ బండ్ నిర్మాణంతో ఫుల్ ట్యాంక్ లెవెల్ కు ఇబ్బంది లేదు . గుడ్డిగా చెరువు ఎఫ్టియల్ ప్రాంతం అంటూ మార్కింగ్లంటూ అనవసర హడావిడి చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయకుండా మునిసిపల్, ఇరిగేషన్ ,రెవెన్యూ అధికారులు సంవయనం పాటించి సమన్వయంతో ముందుకు సాగాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ధర్మార్జున్ ఒక ప్రకటనలో కోరారు.సూర్యాపేట పట్టణంలో కొంతమంది సృష్టిస్తున్న పుకార్లు మరొకవైపు కొంతమంది అధికారులు అత్యుత్సహం ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నాయని ధర్మార్జున్ అన్నారు. కొంతమంది ఈ అంశాలను రాజకీయంగా ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. చెరువుల ఆక్రమణలపై శాస్త్రీయ పరిశీలన నివేదికలు తయారు చేసి వాటికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి అన్నారు. గతంలో సద్దలచెరువును కాపాడాలంటూ మేము పోరాటం చేస్తా ఉంటే పట్టించుకోకుండా నడి చెరువులో మట్టి నింపి పార్కులో పేరుతో హంగామా సృష్టించి మేము అభివృద్ధికి వ్యతిరేకం అని ప్రజలను పట్టించిన వారు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. గత పాలకులు శాస్త్రీయంగా పట్టించుకోకపోవడం మూలంగా ఉత్పన్నమైన పరిస్థితులను జాగ్రత్తగా పరిశీలించి పరిష్కార మార్గాలు వెతకాలని పేద ప్రజలు ఎవరైనాఎఫ్టియల్ పరిధిలో ఇండ్లు ఏర్పాటు చేసుకున్నట్లయితే వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన తర్వాతనే ఆ ఇండ్ల గురించి మాట్లాడాలని అన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన భైంసా నూతన ఎస్ఎచ్ఓ గోపీనాథ్.



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి. భైంసా పోలీస్ స్టేషన్ ఎస్ఎచ్ఓ గా నూతనంగా నియమితులైన ఇన్స్పెక్టర్ గోపినాథ్ శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ జానకి షర్మిలను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా భైంసా సమస్యలపై చర్చించారు. కాగా గోపీనాథ్ గతంలో హైదరాబాద్ లోని కూకట్ పల్లి (కెపిహెచ్బి), శంకర్ పల్లి, సైబరాబాద్ టాస్క్ ఫోర్స్ లో విధులు నిర్వహించారు. తాజాగ భైంసాకు బదిలీపై వచ్చి బాధితులు స్వీకరించారు.

# డాక్టరు గారి జాడ ఏడ? కాంపౌండర్ లేడు అటెండర్ రాదు!



అక్షరవిజేత మామడ: మండలం లోని పొన్కల్ గ్రామం లో 1986 లో అంటే సుమారు 38 సంవత్సరాల క్రితం ప్రారంభించిన వైద్యశాల లో పొన్కల్ తో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల వారికి హోమియో వైద్య సేవలు అందేవి.గతం లో ఇక్కడ పనిచేసిన వైద్యులు బదిలీ పై వెళ్ళడం వలన కాంపౌండర్ కూడా లేక తాళం వేసి వుంటుంది. ఒక అంటెండర్ వున్నాగానీ అంగవైకల్యం కారణాన ఆమె రావడం లేదని సమాచారం.

హోమియో మందులు వ్యాధులకు మంచిగా పని చేస్తాయని చాలామంది నమ్మకం.

గతంలో గ్రామం నుండే కాక చుట్టుపక్కల గ్రామాల నుండి ఇక్కడకు వచ్చి చికిత్స పొందేవారు. ఇపుడు హోమియో చికిత్స పై నమ్మకం ఉన్న పేషెంట్లు జిల్లాకు వెళ్లి వైద్యం చేసుకునే పరిస్థితి నెలకొంది. ప్రతి సంవత్సరం కొన్ని లక్షల మందులు వైద్యశాలకు వస్తున్న మాటే గాని అన్ని వృధాగా మూలన పడి ఉంటున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి వైద్యశాలకు వైద్యున్ని మరియు కాంపౌండర్ను నియమించాలని గ్రామస్తులు, హోమియో చికిత్స పట్ల ఆసక్తి కలిగిన వారు కోరుతున్నారు.

# మార్కెట్ కమిటీలో గ్రామానికి స్థానం కల్పించాలి

**-ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేసిన వెల్జాల్ గ్రామస్తులు.**



అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో: ఆమనగల్ మార్కెట్ కమిటీలో తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామానికి సముచిత స్థానం కల్పించి,ప్రాధాన్యతను ఇవ్వాలని స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిని శుక్రవారం గ్రామస్తులు కలిసి వినతి పత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో వెల్జాల్ మాజీ ఎంపిటిసి జి.శ్రీనివాస్ మూర్తి,జూలపల్లి మాజీ సర్పంచ్ వి. జైపాల్ రెడ్డి,కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుడుముల శ్రీకాంత్ రెడ్డి,వెల్జాల్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ అజీజ్,తదితరులు ఉన్నారు...

## సాహితీ వేత్త ప్రభాకరాచార్యులకు

# ప్రపంచ సాహితీ సదస్సుకు ఆహ్వానం



అక్షర విజేత అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట చెందిన వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా,ఆంధ్ర కళావేదిక ఖతార్ సంయుక్త ఆధ్వర్యంలో ఖతార్ దేశంలోని దోహా నగరంలో నిర్వహిస్తున్న 9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సుకు అశ్వారావుపేటకు చెందిన సాహితీవేత్త, సి.నా.రె అవార్డు గ్రహీత డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు ఎంపిక అయ్యారు. ఈమేరకు సదస్సు సంచాలకులు రాధిక మంగిపూడి నుండి సమాచారాన్ని అందుకున్నారు. నవంబర్ 22,23 తేదీలలో దోహాలోని యం.ఐ.ఇ, యస్.పి.పి యూనివర్సిటీ ఆడిటోరియం లో జరిగే ఈ సదస్సులో "తెలుగు సాహితీవనంలో వ్యంజకాలు" అను అంశంపై పరిశోధనా పత్రాన్ని సమర్పించనున్నారు. దేశ విదేశాల నుండి సాహితీవేత్తలు హాజరయ్యే ప్రతిష్టాత్మకమైన ఈ సదస్సులో అశ్వారావుపేట వాసికి అవకాశం రావడం పట్ల ఉపాధ్యాయులు, సి.ఆర్.పిలు, సాహితీవేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అవినీతి అర్చకున్ని తిరిగి తీసుకునేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్తులు ఆగ్రహం

**-ఒక్క ఛాన్స్ ఇచ్చి చూద్దామన్న గ్రామ పెద్దలు**

**-లక్షల్లో అవినీతికి పాల్పడ్డ వ్యక్తికి ఛాన్స్ ఇచ్చేదే లేదని ముక్తకంఠంతో గ్రామస్తులు ఫైర్**

**-ఒక్కొక్కటిగా అవినీతి చిట్టా సాక్షాలతో సహా విప్పడంతో అక్కడనుండి మెల్లిగా జారుకున్న సదరు పూజారి**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి సూర్యాపేట(పిల్లలమర్రి) : మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శివాలయం ఎదుట 12వ వార్డు కౌన్సిలర్ బచ్చలకురి శ్రీనివాస్ సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశం రసాబసాగా మారింది. పలు అవినీతి ఆరోపణలతో గత రెండు నెలల క్రితం దేవాలయం నుండి తొలగించిన ఎరకేశ్వరాలయ పూజారి నందీశ్వర్ శర్మను తిరిగి తీసుకునేందుకు గ్రామ పెద్దలతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. గతాన్ని వదిలేసి ఒక అవకాశం ఇచ్చి చూద్దామని గ్రామ పెద్దలు అనడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయానికి వచ్చే విరాళాలలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడడంతో పాటు పూజలు, పలు సమస్యలతో మానసిక ఒత్తిడిలో ఉన్న భక్తుల బలహీనతలను వారి సమస్య తీవ్రతను బట్టి రూ 10 వేల నుండి లక్ష రూపాయల వరకు పూజలు, హోమాల పేరుతో వసూలు చేసిన్నట్లు సాక్షాలు ఉన్నాయన్నారు. అంతేకాకుండా దేవాలయానికి వచ్చే భక్తుల ఫోన్ నెంబర్లు తీసుకొని ప్రతినెల ఏదో ఒక కార్యక్రమం పేరుతో వసూలు చేసి, కమిటీ కి ఇవ్వకుండా వాడుకున్నట్లు ఆధారాలు ఉన్నాయన్నారు. 2016 జూన్ ఒకటో తేదీన చేతి సంచి, కట్టుబట్టలతో గ్రామానికి వచ్చిన సదరు పూజారి ప్రస్తుతం 12 ఎకరాల వ్యవసాయ భూమి, మూడు అంతస్తుల ఇల్లు, ట్రాక్టర్, కారు రెండు బైక్లు, ఇంట్లో ఉన్న అందరికీ ఐఫోన్లు ఎలా కొనుగోలు చేశారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇంత అవినీతికి పాల్పడ్డాడని తెలిసి మళ్ళీ అవకాశం ఇస్తే ఇంకా ప్రమాదకరంగా మారుతాడని అందరూ ముక్తకంఠంగా వ్యతిరేకించారు.

### మంత్రి, మాజీ మంత్రిని ఏమార్చే ప్రయత్నం....

స్వతహాగా వాక్ చాతుర్యం కలిగిన సదరు పూజారి నందీశ్వర్ శర్మది ఖమ్మం జిల్లా కల్లూరు మండలం. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ది అదే గ్రామం కావడంతో అక్కడి గ్రామ పెద్దలతో వెళ్లి ఆయనను కలిసి పిల్లలమర్రి శివాలయాలను తానే అభివృద్ధి చేశానని, చిన్నచిన్న పొరపాట్లు జరిగాయని మళ్లీ జరగకుండా చూసుకుంటానని, తిరిగి అదే దేవాలయంలో పూజారిగా అవకాశం ఇప్పించాలని కోరాడు. దీంతో సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి పొంగులేటి ఫోన్ చేసి అవకాశం ఉంటే పూజారిని తిరిగి తీసుకోవాలని కోరారు. దీంతో మాజీ మంత్రి దామోదర్ రెడ్డి గ్రామ పెద్దలు సమావేశం ఏర్పాటు చేసుకొని గ్రామంలోని నిర్ణయం తీసుకోవాలని సూచించారు.



లక్షల్లో అవినీతికి పాల్పడిన పూజారి మంత్రి పొంగులేటి, మాజీ మంత్రి దామోదర్ రెడ్డి లను ఏమర్చే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు.

### నందీశ్వర శర్మ కాదు.. నందయ్య

దేవాలయంలో పనిచేసిన పూజారి తన పేరు నందీశ్వర శర్మగా గ్రామస్తులకు భక్తులకు పరిచయం చేసుకోవడంతో పాటు దేవాలయ బోర్డులపై సైతం తన పేరును ప్రచురించుకున్నారు. కానీ నందీశ్వర శర్మ అసలు పేరు నందయ్య అని, వారి కుటుంబీకులు అసలు పూజారులే కాదని గ్రామస్తులు చెప్తున్నారు.

### సుక్క ముక్క లేనిదే ముద్ద దిగదు

పూజారి ల కుటుంబం కాకపోవడంతో నందయ్యకు ముందు నుండే మద్యం, మాంసం అలవాట్లు ఉండేవని, దేవాలయం లో పని చేస్తూ దేవాలయంలో నివాసం ఉంటూ ఆ అలవాట్లను కొనసాగించ వద్దని ఎన్నోసార్లు హెచ్చరించినట్లు గ్రామస్తులు తెలిపారు. అయినా అతని తీరు మారలేదని చెప్తున్నారు.

### సమగ్ర విచారణ చేయాలి

2016 లో దేవాలయంలో పూజారిగా వచ్చిన నందయ్య రెండు మూడేళు పని చేసిన తర్వాత పూర్తిగా డబ్బు సంపాదన పై దృష్టి పెట్టినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మొత్తం ఎన్ఆర్ఐ లను, వ్యాపారస్తులను పూజలు హోమాలు పేరుతో భారీగా వసూలు చేశాడన్నారు. ఇంట్లో అందరి ఎకౌంట్ స్టేట్మెంట్ తీసి సమగ్ర విచారణ చేయాలని గ్రామస్తులు కోరారు.

## తెలంగాణ ప్రజల అభివృద్ధి, ఆకాంక్షలను నెరవేర్చిన

# ప్రజాసేవ పారాయణుడు కొండా లక్ష్మణ్ బాపూజీ..

**-కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ..**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి తెలంగాణ ప్రజల అభివృద్ధి ఆకాంక్షలను నెరవేర్చిన ప్రజాసేవ పారాయణుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ఈ రోజు కలెక్టరేట్ సమావేశ మందిరం నందు కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల అభివృద్ధి కొరకు, ఆశయాల కొరకు ఎంతో కృషి చేశారని, తెలంగాణ వెనుకబాటుతనాన్ని రూపుమాపడానికి దిశ, నిర్దేశం చేశారని, ప్రజల మౌలిక సౌకర్యాలు, ఆర్థికంగా బలపడాలని ఎన్నో పోరాటాలు చేశారని ఆయన పోరాటాల వలన తెలంగాణ గతంలో ఎలాగ ఉందో, ప్రస్తుతం తెలంగాణ ఎలా ఉందో తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థులు తెలంగాణ చరిత్ర, పోరాటాలు, త్యాగాలు గురించి తెలుసుకోవాలని, అట్టి ఆశయాలను, కృషిని ఎప్పుడు గుర్తుంచుకోవాలి ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను, కృషిని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనసూర్య, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి లత, కలెక్టరేట్ సూపరెంటెంట్ పద్మారావు, బి.సి జిల్లా అధ్యక్షుడు చల్లమల్ల నరసింహ, బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ, సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జుట్టుకొండ సత్యనారాయణ, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పట్ల శ్రీరాములు, పెరిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రాంబాబు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు గోగుల రమేష్, గండూరి రమేష్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పాశం అనంతరావు, మాల మహానాడు అధ్యక్షులు తల్లమల్ల హసేన్, బీసీ ఉద్యోగ సంఘం నాయకులు బెల్లంకొండ రామ్మూర్తి, టీఎన్జీవో జిల్లా సెక్రెటరీ దున్న శ్యామ్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బట్టు గోపి, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు

# మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ఖండించండి

### మత్తుకు బానిసవుతున్న యువత



అక్షర విజేత నర్సంపేట/ నర్సంపేటలోని భద్రకాళి ఒకేషనల్ ఎస్ ఆర్ ఒకేషనల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సదస్సుకు ఏం ఎస్ ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్ధూ మాదిగ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పిడిఎస్యూ రాష్ట్ర సహా కార్యదర్శి గుర్రం అజయ్ బిసి పవర్ కొమ్ము శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ ఈ దేశంలో మహిళలపై జరుగుతున్న అనిచివేత, అత్యాచారాలు ప్రభుత్వ పాలన నిర్వీర్యమై ప్రభుత్వ ఆర్థిక లాభాల కోసం యువతను సమాజానికి నష్టం చేస్తూ మద్యాన్ని మాదకద్రవ్యాలను విచ్చలవిడిగా అమ్మకాలు చేపిస్తూ మహిళలపై అత్యాచారాలకు పాల్పడే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి వ్యవస్థను ప్రోత్సహిస్తూ లాభాలను ఆశిస్తున్నారు రోజుకొకటి అత్యాచారం జరుగుతున్న సరైన చట్టాలను తీసుకురాకుండా నిందితులపై సరైన శిక్షలు విధించకుండా నామమాత్రానికే విచారణ చేస్తూ నిందితులను వదిలి పెడుతున్న పరిస్థితి మన దేశంలో ఉంది కాబట్టి ఇలాంటి దారుణాలకు పాలు పడే వ్యక్తులపై ప్రభుత్వాలు కఠినమైన శిక్షలను విధించి బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా చూడాల్సిన అవసరం వారు అన్నారు ఈరోజు యువత మారకద్రవ్యాలకు బానిసలుగా మారి అతి చిన్న వయసులోనే మరణాలకు స్తుంది ఇకనైనా పోలీసులు ప్రభుత్వ వ్యవస్థ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థినీలు నరేష్ నవీన్ మహేష్ నరేష్ నవీను మహేష్, ప్రశాంతు పాల్గొన్నారు

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ, జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజి రోడ్డులో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద స్వాతంత్ర సమరయోధుడు, మాజీ మంత్రివర్యులు, న్యాయవాది, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తొలి,మలిదశ నిస్వార్థ ఉద్యమకారుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ, జయంతి కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముందుగా వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ, బీసీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రాజా, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి చలమల్ల నర్సింహులు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, ప్రత్యేకతలు తెలంగాణ రాష్ట్ర తొలి దేశం మలి దశ ఉద్యమంలో తమ చివరి రక్తబొట్టు వరకు పోరాటం చేసిన మహా గొప్ప నాయకుడని బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై, హక్కులకై నిరంతరం పోరాటాలు చేసి ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు ఉద్యమంలో తన 95వ ఏట చలికాలం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దీక్షలు చేయడం జరిగింది. అంతేకాదు తొలి దశ ఉద్యమంలో తన మంత్రి పదవికి రాజీనామా చేసిన మొట్టమొదటి నాయకుడని మలి దశ ఉద్యమంలో హైదరాబాదులోని జలదృశ్యం వద్ద ఉన్న తన సొంత ఇంటిని టిఆర్ఎస్ పార్టీకి ఉచితంగా శాశ్వతంగా ఇవ్వడం జరిగింది. తొలి దశ ఉద్యమంలో అరెస్టు అయిన నాయకులకు కార్యకర్తలకు కోర్టులో ఉచితంగా వాదించి వారికి బెల్ ఇప్పించి జైలు నుండి విడిపించిన మహా నిస్వార్థ పోరాటల నాయకుడని కొనియాడారు. తన జీవితాన్ని మొత్తం తెలంగాణ యావత్ ప్రజలకే అంకితం చేసినాడు అని వారిని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని, వారు తెలంగాణ ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచి ఉంటాడని, వారిని స్మరించుకోవలసిన బాధ్యత తెలంగాణ ప్రజల అందరిపై ఉందని అన్నారు. వారి జీవిత చరిత్రను భావితరాలకు తెలియడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాఠ్యాంశాలు గా చేర్చాలని డిమాండ్ చేశారు వారి ఆశయ సాధన కొరకు సామాజిక తెలంగాణ సాధించుటకు అందరము కృషి చేయాలని అదేవిధంగా నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వారి ఆశయలు నెరవేర్చినాడే వారికి ఘనమైన నివాళులు అర్పించిన వారం అవుతామని అన్నారు. సూర్యాపేటలో వారి విగ్రహ ప్రతిష్టాపనకు స్థలం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పెండం కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం నగేష్, పద్మశాలి సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి యలగందుల సుదర్శన్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు వసంత సత్యనారాయణ పిల్లే యాదవ్,తెలంగాణ జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ కుంట్ల ధర్మార్జున్,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు,తలమల్ల హస్సేన్, తెలంగాణ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పట్ల శ్రీరాములు,పోపా జిల్లా అధ్యక్షులు మిరియాల గోపాల కృష్ణ, రిటైర్డ్ ప్రొఫెసర్ ఈపూరి సుదర్శన్, పద్మశాలి సంఘం మహిళ అధ్యక్షురాలు కనుకుంట్ల శారదా దేవి, చిదిరాల శోభరాణి, యూత్ జిల్లా అధ్యక్షులు మిట్ట కోల యుగంధర్, రజక ఎస్సీ సాధన పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సట్టు నాగయ్య, బీసీ నాయకులు తన్నీరు వాసుదేవ్, దాసరి వెంకన్న యాదవ్, సముద్రాల రాంబాబు, పున్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా తో పేదలు బతుకులు చిద్రం

**-కేంద్ర ప్రభుత్వం స్పందించి హైడ్రా ను ఆపాలి**

**-సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్**



అక్షరాభిషేక సూర్యాపేట ప్రతినిధి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాతో నివాస గృహాలు కూల్చివేతకు గురైన పేదల బతుకులు చిద్రమవుతున్నాయని వెంటనే హైడ్రాను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు సావిత్రిబాయి పూలే జాతీయ విశిష్ట సేవా అవార్డు గ్రహీత పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ లో అధికారులు ఇళ్లను మార్కింగ్ చేయడానికి వస్తే స్థానిక ప్రజలు అడ్డుకున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు కోల్పోవడంతో ఎంతోమంది నిరుపేదలు ప్రజలు దిక్కుతోచని పరిస్థితుల్లో నిరాశ్రయులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే రేవంత్ రెడ్డి ప్రజల కన్నీటికి కారణమయ్యాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు రాష్ట్రంలో మార్పు కోరుకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో హైడ్రమాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా హైడ్రా తో ఎంతోమంది తమ నివాసాలను కోల్పోయి దిక్కు తోచని స్థితిలో ఉన్నారని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో హైడ్రా కొనసాగితే పేద, మధ్య తరగతి వర్గాల ప్రజల ఇళ్లను కూల్చితే పేదల ఆత్మహత్యలతోపాటు పేదల తిరుగుబాటు కూడా ప్రభుత్వం చవిచూడక తప్పదని హెచ్చరించారు. బడా నాయకుల ఆస్తులను కాపాడుతున్న రేవంత్ రెడ్డి పేదల ఇండ్లను కూల్చడం విడ్డూరంగా ఉందన్నారు. హైడ్రా పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో హైడ్రా పేరుతో నిరుపేదల, ప్రజలపై జరుగుతున్న దాడులపై రాష్ట్ర ప్రతిపక్ష పార్టీల నాయకులతో పాటు కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ చొరవ తీసుకొని ప్రజలను కాపాడడంతోపాటు హైడ్రాను ఆపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సహోదరుడు దేవత్ కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షుడు ఖమ్మం పాటీ అంజయ్య గౌడ్ పట్టణ ఉపాధ్యక్షుడు పట్టేటి కిరణ్ షాప్ వెంకట్ రెడ్డి పట్టణ కార్యదర్శి అయిత గాని మల్లయ్య గౌడ్ సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్ ఎండి రషీద్ శేఖర్ నీలయ తదితరులు పాల్గొన్నారు

# సాలూరులో వైసిపికి వాక్ అవుట్... జనసేనకు జిందాబాద్



అక్షర విజేత:విజయనగరం జిల్లా ప్రతినిధి: జిల్లాలోని సాలూరు పురపాలక సంఘం ఒకప్పుడు కాంగ్రెస్‌కు, తదుపరి వైసిపికి పెట్టని కోటగా ్నండేది. అయితే గత ఐదేళ్ళ వైసిపిపాలనలో విసిగి వేసారిన అనేకమంది నాయకులు పార్టీ వీడి ఇతర పార్టీలవైపు వలసరావడం మొదల్కెంది. ముఖ్యంగా పురపాలక సంఘలో ఇంకా పదవిలో ఉన్న అనేకమంది కౌన్సిలర్లు కూడా పార్టీకి గుడ్ బై చెప్పి జనసేనలోకి వచ్చారు. జిల్లా జనసేన నాయకులు గురాన అయ్యలు సమక్షంలో వీరంతా పార్టీ కండువా కప్పుకున్నారు.ఎంతో రాజకీయ అనుభవం ఉన్న జరజాపు ఈశ్వరరావు(మాజీ మున్సిపల& చైర్మన్), ప్రస్తు మున్సిపల్ వైస్ చైర్మన్ జరజాపు దీప్తి, వైసిపి ప్రధాన కార్యదర్శి జరజాపు సూరిబాబు, వైసిపి రాష్ట్ర బిసిసెల్ కార్యదర్శి ప్రస్తు కౌన్సిలర్ రాపాక మాధవరావు, ప్రస్తు కూన్సిలర్లు పప్పల లక్ష్మణరావు, జరజాపు నీలిమ. లింగాల దుర్గా సంహాచలం, గొల్లపల్లి వరప్రసాద్, జరజాపు దీలీప్, వంగపండు వేంకటేష్ శుక్రవారం పార్టీని వీడగా...ఇంకా ఆ దారరిలో అనేకమంది నాయకులు, సర్పంచులు కూడా వస్తున్నారని జనసేన వర్గాలు తెలిపాయి. కాగా జిల్లా కేంద్రంలో ఉన్న అవనాపు కుటుంబం ఇప్పటికే పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలోకి వెళ్ళారు.

# స్వరాష్ట్రం కోసం తన పదవులను త్యజించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ.

**-బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి.**

**-హాజరైన జిల్లా కలెక్టర్ శశాంక.**



అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో: స్వరాష్ట్రం కోసం తన పదవులను సైతం త్యజించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు.శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనకు తన పదవిని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సహకార చట్టంలో అనేక మార్పులను తీసుకువచ్చి సహకార సంఘాల ద్వారా బడుగు, బలహీన వర్గాల బలోపేతానికి కొండా లక్ష్మణ్ బాపూజీ కృషి చేశారని,స్వరాష్ట్రంగా తెలంగాణ వచ్చేవరకు తాను ఎలాంటి పదవులను చేపట్టబోనని ప్రతిజ్ఞ చేశారని, 90 సంవత్సరాల వయసులోను సైతం ఆయన ఎలాంటి భయం లేకుండా రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు.109వ జయంతి లో భాగంగా కొండా లక్ష్మణ్ బాపూజీని స్మరించుకోవడం ఎంతో సంతోషమని అన్నారు.నివాళులర్పిస్తూ కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను నేటి యువతి, యువకులకు అందరికి తెలియాలన్నారు.నేటి యువతకు ఆయన పోరాటలు, త్యాగాలను సైతం తెలుకోవడంలో ప్రాధాన్యత చూపాలన్నారు.త్యాగాలకు మరో పేరైన కొండా లక్ష్మణ్ బాపూజీ గురించి అందరికీ తెలియజేయడంతోపాటు ఆనాడు పోరాటాలు చేసిన ఉద్యమకారుల గురించి కూడా తెలుసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఏఓ సునీల్ నాతాని,బిసి వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ డి.కేషురాం,తెలంగాణ రాష్ట్ర బిసి ఫ్రంట్ చైర్మన్ గొరిగే మల్లేష్ యాదవ్,బిసి ప్రజా సంఘాల నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# ఆదర్శనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ.



అక్షర విజేత,రంగారెడ్డి బ్యూరో: ఆదర్శనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు ఫరూక్ నగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి,ఎం.జయంత్ రెడ్డి అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల సందర్బంగా శుక్రవారం ఫరూక్ నగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి,ఎం.జయంత్ రెడ్డి,సూపరింటెండెంట్,శ్రీనివాసరెడ్డి,సీనియర్ అసిస్టెంట్ ఎం.ప్రమోద్ కుమార్,జూనియర్ అసిస్టెంట్ కుమారి జెరూషా,టైపిస్టు శ్రీమతి శైలజ,కంప్యూటర్ ఆపరేటర్లు మరియు ఆఫీస్ సబార్డినేట్స్ పాల్గొన్నారు..

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885,vijethatelugudaily@gmail.com